# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 67 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 28 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 67 28-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కేసు

### మరో ఇద్దరిని కస్టడీకి తీసుకున్న సిట్



తిరుమల, తెలుగురాష్ట్రం ప్రతినిధి

శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి కేసులో పురోగతి కనిపిస్తుంది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను కస్టడీకి తీసుకున్నట్లు సిట్ అధికారులు వెల్లడించారు. నెల్లూరు ఏసీబీ కోర్టులో పిటిషన్ వేసి కస్టడీలోకి తీసుకున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కేసు విచారణ కోసం ఎ-12 హరిమోహన్, బోలేబాబా మిల్క్ ఫుడ్ జీఎం హరిద్వార్?లను ఐదు రోజులపాటు సిట్ కస్టడీలోకి తీసుకుంది. కల్తీ నెయ్యి కేసులో ఇప్పటి వరకు దాదాపు ఆరుగురిని సిట్ అధికారులు అరెస్టు చేశారు.




## మే 2న పనుల పునఃప్రారంభం - ప్రధాని మోడీ రోడ్ షో రద్దు

అమరావతి ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నారు.ఆయన రాక సందర్భంగా,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రోజు సాయంత్రం మంత్రులు,ఉన్నతాధికారులతో కలిసి ఉండవల్లి మండలంలోని తన నివాసంలో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో, సీఎం చంద్రబాబు,ప్రధాని పర్యటన సమయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా చూస్తారని ఆదేశించారు.సీఎం చంద్రబాబు అమరావతిని "అందరి రాజధాని"గా పేర్కొన్నది.అమరావతి నిర్మాణంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలని,తద్వారా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి సాధించాలని ఆయన తెలిపారు.ఆయన మాటల్లో, అమరావతి నిర్మాణం అన్ని ప్రాంతాల ప్రజల కలిసి కలుసుకున్న ప్రయత్నం, ఈ ప్రాజెక్ట్ అందరి రాజధానిగా వికసించాలి" అని చెప్పారు.

**ప్రధాని పర్యటనలో కీలకమైన కార్యక్రమాలు**

ప్రధాని నరేంద్ర మోదీ, మే 2వ తేదీన మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు.ఈ పర్యటనలో, ప్రధాని అమరావతిలో పలు ప్రధాన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం, శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో అమరావతిలో భారీ బహిరంగ సభ జరుగనుంది.ఇందులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ప్రసంగించి, రాజధాని ప్రాజెక్టు ప్రగతిపై వివరణ ఇస్తారు.ప్రధాని పర్యటన కోసం భారీ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాల్లో, సభాస్థలం, హెలిప్యాడ్‌లు, పార్కింగ్ గ్యారేజీలు, ఇతర అన్ని అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులు ఈ నెల 28 నాటికి పూరి చేయాలని లక్ష్యంగా

- తరువాయి 2లో..



## ప్రజా రాజధానిగా.. అమరావతి

**ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడండి**

**మోదీ పర్యటన, అమరావతి పనుల పున:ప్రారంభంపై**

**సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

అమరావతి ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం రాష్ట్రానికి నవోదయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మే 2న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదగా జరగనున్న రాజధాని అమరావతి పనులు పున:ప్రారంభ కార్యక్రమంపై ఉండవల్లిలోని తన నివాసంలో ఆదివారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు గర్వపడేలా ప్రజా రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. నిన్నటి విధ్వంసం నుంచి రేపటి వికాసం వైపు రాష్ట్ర రాజధాని ప్రయాణం సాగనుందని చెప్పారు. గత ప్రభుత్వం అమరావతిని దెబ్బతీయాలని అనేక కుట్రలు, దాడులు చేసిందని

- తరువాయి 2లో..





## ఏడాది దాటినా.. ఏం చేస్తున్నారు..

- సర్కారుపై కేసీఆర్ ఫైర్
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జన ప్రభంజనం
- ఆపరేషన్ కగార్‌ను ఆపండి
- కేంద్రానికి కేసీఆర్ సూచన
- తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ : కెసిఆర్

3 లో..



## మద్యం ప్రియులకు.. ఏపీ ప్రభుత్వం బంపరాఫర్

### ఏపీలో మద్యం అమ్మకాలపై కూటమి ప్రభుత్వ సంచలన నిర్ణయం

అమరావతి ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం రంగంపై కీలక మార్పులు తీసుకొచ్చింది. నూతన మద్యం విధానాన్ని అమలు చేస్తూ, గతంలో కట్టుబడిన నియంత్రణలను

- తరువాయి 2లో..



### తిరుమలలో మే 1 నుంచి సిఫార్సు లేఖల

## బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తిరుమలలో మే 1 నుంచి సిఫార్సు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తితిదే ప్రకటించింది. జులై 15 వరకు సిఫార్సు లేఖలు అనుమతించబోమని స్పష్టం చేసింది. ప్రజాప్రతినిధులు, తితిదే బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని వెల్లడించింది. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా తితిదే ఈ నిర్ణయం

- తరువాయి 2లో..





## ఆకస్మిక వాతావరణ మార్పు..

**భారీ వర్షాల హెచ్చరికతో ఈ జిల్లాలు అప్రమత్తం**

**తెలుగు రాష్ట్రాలలో వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు**

**భారీ వర్షాలు మరియు ఉష్ణోగ్రతలు**

అమరావతి ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో పాటు ఆకస్మికంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ మార్పులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పలు ప్రాంతాలలో అధిక ఉష్ణోగ్రతలు

- తరువాయి 2లో..

## దండకారణ్యం దద్దరిల్లుతుంది

హైదరాబాద్ ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు మావోయిస్టుల రక్తంతో ఎరుపెక్కాయి. తుపాకీ గుళ్ల వర్షం.. బాంబుల మోతతో కర్రెగుట్టలు మార్మో గుతున్నాయి. హెలికాప్టర్లు, డ్రోన్లు, అత్యాధునిక ఆయు ధాలతో వేల సంఖ్యలో భద్రతా దళాలు..ఆపరేషన్ కగార్‌తో ముందుకు సాగుతున్నాయి. మావోయిస్టులు-భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో 37 మంది మరణించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకూ అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే మావోయిస్టుల మరణాల సంఖ్య మాత్రం భారీగానే ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. నిర్విరామంగా కూంబింగ్ మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్ ఆరో రోజుకు చేరింది. తెలంగాణ, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న కర్రెగుట్ట లో జరిగిన ఎన్‌కౌంటర్ లో భారీగా మావోయిస్టులు మృతిచెందారు. కర్రెగుట్టలో భద్రతా బల గాలు జరిపిన కాల్పుల్లో 37 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తెలు స్తోంది. గత కొన్ని రోజులు గా కేంద్ర పారామిలిటరీ బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగు తున్నాయి. ఈ కాల్పుల్లో ఇదివరకే ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం అందగా.. శనివారం ఆ సంఖ్య 37 కి చేరినట్లు

- తరువాయి 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# విద్యా కుసుమాలు!

'ఎదగడానికెందుకురా తొందరా–ఎదర బతుకంతా చిందర వందరా..' అంటారు ఒక సినీ గీతంలో ఆరుద్ర. విద్యార్థి దశలో ఎదుర్కొనే పరీక్షలు, వాటిని అధిగమించడానికి పడే తిప్పలు.. వేసే తెల్లమొఖాలను కూడా ఈ పాటలో ఆయన ప్రస్తావిస్తారు. 'మ్యాటనీ ఆట ఉంది. బోటనీ పాఠముంది.. సోదరా, ఏది బెస్టురా.?.. అంటే 'ఉందిగా సెప్టెంబర్..మార్చిపైనా..' అంటూ వాయిదా పద్ధతులను తలచుకునే తరం కూడా మారింది. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) గణాంకాల ప్రకారం 2014 నుండి 2022 వరకు రాష్ట్రంలో 3,690 మంది విద్యార్థులు (వీరిలో 1,609 మంది బాలికలు) అర్థాంతరంగా జీవితాలను ముగించారు. ఈ ఎనిమిదేళ్ల కాలంలో కారణాలు ఏవైనా విద్యార్థుల ఆత్మహత్యలు 72 శాతం రాష్ట్రంలో పెరిగాయి. ఇటీవల పాత్రికేయులు ఇదే విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో ప్రస్తావించగా, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని అంగీకరిస్తూనే 'దానికో ప్యాట్రన్ (పద్ధతి) లేదని చెప్పారు. విద్యావ్యవస్థకు దాపురించిన ఈ దుస్థితికి కారణాలను ఆయన చెప్పలేదు.

'డబ్బుకు లేదే సిగ్గు, ఎగ్గు, న్యాయం%ొ%అదుంటే ఏ పనైనా ఖాయం' అని ఒక సినీ కవి రాస్తారు. ఉదారవాద ఆర్థిక సంస్కరణల యుగంలో అన్నింటికి డబ్బే కొలబద్ద! హద్దుల్లేని పెట్టుబడి లాభాల వేటలో ఖండాంతరాలు దాటి పరుగులు తీస్తుంటే, విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసనమౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూచీ పడాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. ఈ స్ఫూర్తిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి, వారిని కదిలించే బాధ్యతను అభ్యుదయ శక్తులు తీసుకోవాలి. భవిష్యత్తు పట్ల భయంలేని సమాజంలోనే కదా వేల ఆలోచనలు వికసించేది! 'వేర్ ద మైండ్ ఈజ్ వితవుట్ ఫియర్%ొ%' అంటారు విశ్వకవి రవీంద్రుడు!

పుట్టగానే పరిమళించే పువ్వుల పక్కనే, ఒక్క పుట్టుకలోనే రెండు జన్మలెత్తి ఇంద్రధనస్సు రెక్కలు తొడుక్కున్న సీతాకోకచిలుకలు ఉంటాయి. ఆ సీతాకోకచిలుకలు లేకుంటే, వాటి కష్టమే లేకుంటే పువ్వులెక్కడీ జీవరాశి మనుగడ ఎక్కడీ ప్రకృతిలో ప్రతి జీవికి తనదైన ప్రత్యేక నైపుణ్యం ఉంటుంది. మనుషులకు, విద్యార్థులకూ అంతే! పాఠశాల దశలో అష్టకష్టాలు పడిన ఐన్‌స్టిన్, థామస్ అల్వా ఎడిసన్, మన భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌లు సాధించిన ఘనతలే దీనికి ఉదాహరణలు. 'కృషి ఉంటే మనుషులు రుషులు (మేధావులు) అవుతారు మహా పురుషులవుతారు %ొ%తరతరాలకు తరగని వెలుగవుతారు. ఇలవేలుపులౌతారు.' అంటే ఇదే! తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పిరికితనం మాని పోరాడాలి! 'అధ్యయనం%ొ%పోరాటం! విద్యార్థి లోకపు నినాదంగా మారాలి! అప్పుడు మాత్రమే నిర్భీతితో విద్యా కుసుమాలు వికసిస్తాయి. యువతరం శిరమెత్తుతుంది. నవతరం గళం విప్పుతుంది.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో

# తమిళనాడు నేత రాధాకృష్ణన్ భేటీ ..

## 'కరుంగాలి కంబు' బహుకరణ

**పవన్ కల్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తమిళనాడు నేత రాధాకృష్ణన్ - పర్యావరణ పరిరక్షణ పోరాటాలను పవన్‌తో పంచుకున్న రాధాకృష్ణన్**



అమరావతి, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నేత కె.ఎస్. రాధాకృష్ణన్ శనివారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్తమాన తమిళనాడు రాజకీయాలు, భాషా సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలపై చర్చించారు. పర్యావరణ పరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై కేరళ ప్రభుత్వంతో సాగిన న్యాయ పోరాటంలో తన పాత్రను రాధాకృష్ణన్ పవన్‌కు తెలియజేశారు. పశ్చిమ కనుమలలో పర్యావరణ పరిరక్షణకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజకీయంగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత కరుణానిధి, నెడుమారన్, ఈవీకే సంపత్ లాంటి నాయకులతో ఉన్న అనుబంధాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌ను సత్కరించి 'కరుంగాలి కంబు'ను రాధాకృష్ణన్ బహుకరించారు. కరుంగాలి కంబుకి ఇరువైపులా పవిత్రమైన పంచలోహాలతో కూడిన క్యాప్స్ ఉంటాయని ఆయన తెలిపారు. కాగా, ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# అమరావతికి ప్రధాని మోడీ రాక

పెట్టుకున్నారు.ఈ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు.

**ప్రధాని పర్యటనతో కీలక ముందడుగు**

మోదీ పర్యటనలో దాదాపు లక్ష కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ పనులు అమరావతిలో భారీ అభివృద్ధి పనులలో భాగంగా ఉండి, అమరావతిని ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగా చేయడానికి ఒక కీలక అడుగు అవుతాయి.మే 2వ తేదీన అమరావతిలో జరుగనున్న ఈ ఉత్సవం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ఎంతో ప్రత్యేకమైనది.ఇది కేవలం ఒక రాష్ట్ర రాజధాని నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం కాకుండా, ఆ రాష్ట్ర ప్రజల సంయుక్త ప్రయత్నం, వాటి పురోగతికి సంబంధించిన ఘనత కూడా.ప్రధాని మోదీ పర్యటనతో, ఈ ప్రాజెక్ట్‌కు ఒక కొత్త జీవితం లభిస్తుందని అంచనా వేస్తున్నారు.

**ప్రధాని మోడీ రోడ్ షో రద్దు**

తీవ్రవాదులు పర్యాటకులను చంపిన నేపథ్యంలో రోడ్ షోలను రద్దు చేశారు.తొలుత మోదీ హెలిప్యాడ్‌ను ఏపీ సచివాలయం వద్ద ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి సుమారు కిలోమీటర్ మేర సభ వరకు ప్రధాని మోదీ రోడ్ షో చేసేలా అధికారులు ప్లాన్ చేశారు. ముప్పైవేల మంది రాజధాని మహిళా రైతులు రోడ్డుకు ఇరువైపులా నిల్చుని ప్రధానిని పూలతో ఆహ్వానించేలా రూట్ మ్యాప్ రూపొందించారు. ఇప్పటికే ఆ మార్గంలో బారికేడ్లను కూడా ఏర్పాటు చేశారు. అయితే రీసెంట్‌గా జమ్ము,కాశ్మీర్‌లోని వహల్‌గావ్‌లో తీవ్రవాదులు పర్యాటకులపై దాడులు చేసిన నేపథ్యంలో పీఎం భద్రత రీత్యా.. అమరావతిలో ఆయన పర్యటనపై పలు ఆంక్షలను ఇంటెలిజెన్స్ విధించింది.వేలాది మంది మధ్య ఓపెన్ టాప్ జీప్‌లో ప్రధానమంత్రిని వేదిక వద్దకు తీసుకురావడం భద్రతా పరంగా అంత మంచిది కాదని తేల్చిచెప్పింది. రోడ్ షోను రద్దు చేయాలని ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ ఇప్పటికే తేల్చిచెప్పింది. దానిని ప్రధానమంత్రి పర్యటనకు స్టేట్ కో–ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న వీరపాండ్యన్ శనివారం ప్రకటించారు. ఓపెన్ టాప్‌లో రోడ్ షో ఉండదన్నారు. ఆ మేరకు ఏర్పాట్లలో మార్పులు చేయాలన్నారు. ఓపెన్ టాప్ రోడ్ షో రద్దు అయినా హెలీప్యాడ్ నుంచి కారులో ప్రధానమంత్రిని వేదిక వద్దకు తీసుకువస్తున్న మార్గంలో ఇరువైపులా 15 వేల మందితో స్వాగతం పలికేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. వాటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. యథావిధిగా సభ..ప్రధాని రోడ్డు షో మాత్రమే రద్దు చేయగా.. యథావిధిగా సభ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు అయిదు లక్షల మంది ప్రజలు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు మోదీ పర్యటనకు ఈసారి భద్రత కట్టుదిట్టం చేశారు.

# ప్రజా రాజధానిగా.. అమరావతి

విమర్శించారు. గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన సవాళ్లను పరిష్కరించి, నిలిచిపోయిన పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే మళ్లీ పట్టాలెక్కిస్తుందన్నారు. ఏ ప్రధాని చేతుల మీదుగా అయితే శంకుస్థాపన చేసిన రాజధానిని విధ్వంసం చేశారో, మళ్లీ అదే ప్రధాని చేతుల మీదుగా పనులు తిరిగి ప్రారంభించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా, వేడుకగా నిర్వహించాలని ఆదేశించారు. ఒక అద్భుత రాజధానిని నిర్మించి విధ్వంసకారులకు గట్టి సమాధానం చెబుతామన్నారు. అమరావతి రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్ష, సెంటిమెంట్ అని, దీనిని ఎవరూ దెబ్బతీయలేరని తెలిపారు. సంపద సృష్టి కేంద్రంగా ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాంతంగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు, 'నాది ఆంధ్రప్రదేశ్–నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మాణం ఉంటుందన్నారు. ప్రధాని కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉన్నారని, ఇటీవల ఢిల్లీలో ఆయనతో జరిగిన భేటీలో పలు సూచనలు చేశారని చెప్పారు.

**ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు**

రాజధాని పనులు పున:ప్రారంభం కార్యక్రమం నిర్వహణ క్రమాన్ని, ఏర్పాట్లను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూడాలని అధికారులకు సిఎం సూచనలు చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుంచి సభకు వచ్చే వారికి తాగునీరు, ఆహారం అందించాలని తెలిపారు. భద్రతా పరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా వేదిక వద్దకు చేరుకునేలా చూడాలని ఆదేశించారు. రాజధాని గ్రామాల ప్రజలకు ఈ కార్యక్రమంలో ఎక్కువ భాగస్వామ్యం ఉంటుందని, వారంతా సభకు రావాలని భావిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి నారాయణ, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకు.. ఏపీ ప్రభుత్వం బంపరాఫర్

సడలించింది. ప్రత్యేకంగా బ్రాండెడ్ మద్యం విక్రయాలను తిరిగి ప్రారంభిస్తూ, ప్రజలకు విస్తృత ఎంపికలను అందుబాటులోకి తీసుకువచ్చారు. రూ.99కు క్వార్టర్ మద్యం అందుబాటులోకి తీసుకువచ్చి, సాధారణ ప్రజలకు సైతం మద్యం సులభంగా లభించేలా చర్యలు తీసుకున్నారు. ఇది మద్యం ప్రియులకు నిజమైన "కిక్" ఇచ్చేలా మారింది. ఒక వైపు పాత పరిమితులను తొలగిస్తూ, మరోవైపు కొత్త అవకాశాలను సృష్టించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది.

**త్రీ స్టార్ హోటళ్ల బార్ల లైసెన్సు ఫీజు భారీగా తగ్గింపు**

మరొక కీలక నిర్ణయం కింద, ప్రభుత్వం త్రీ స్టార్ హోటళ్లు మరియు పై స్థాయి హోటళ్లలో బార్ల లైసెన్సు ఫీజును గణనీయంగా తగ్గించింది. ఇప్పటివరకు అమలులో ఉన్న రూ.66.5 లక్షల ఫీజును రూ.25 లక్షలకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నాన్–రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీ కూడా ఈ తగ్గింపులో భాగమైంది. ఇది సెప్టెంబరు 1, 2025 నుంచి అమల్లోకి రానుంది. హోటల్ ఇండస్ట్రీ నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, పర్యాటక రంగానికి బలాన్ని ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఫీజుల తగ్గింపు ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షించి, హోటల్ పరిశ్రమను మరింత అభివృద్ధి చేసే లక్ష్యాన్ని ప్రభుత్వం సెట్ చేసుకుంది.

**పర్యాటకం, పెట్టుబడులకు బలమైన ఊతం**

ఏపీ హోటల్స్ అసోసియేషన్ నుంచి వచ్చిన విజ్ఞప్తిలో, దేశంలో ఎక్కడా లేని విధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని స్పష్టంగా వివరించారు. దీంతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (%ఖీణ×%) కూడా రాష్ట్రానికి రావడం తగ్గిందని తెలిపారు. దీనిని సమీక్షించిన ప్రభుత్వం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా కొత్త పాలసీ అమలు చేయాలని నిర్ణయించింది. బార్ లైసెన్సు ఫీజుల తగ్గింపుతో పాటు, హైఎండ్ రిసార్టులు, లగ్జరీ హోటళ్ల అభివృద్ధికి ఇది మార్గం కల్పించనుంది. అంతేకాదు, స్థానిక జనాభా పరిమితులు లేకుండా, స్టార్ హోటళ్లు ఉన్నచోట ఏమైనా బార్ లైసెన్సులు మంజూరు చేయబోతున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

**అమలులోకి కొత్త విధానం: కీలక తేదీలు**

ఈ ఉత్తర్వులు సెప్టెంబరు 1, 2025 నుంచి అధికారికంగా అమలులోకి రానున్నాయి. అయితే, ఆ తేదీకి ముందు ధరఖాస్తు చేసుకునే హోటళ్లకు మునుపటి ఛార్జీలే వర్తించనున్నాయి. సెప్టెంబరు 1, 2025 తరువాత మాత్రమే తగ్గించిన ఫీజులు ప్రయోజనాన్ని అందించనున్నాయి. ఆగస్టు 31, 2025 నాటికి హోటళ్ల గడువు పూర్తయ్యేలా స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నిర్ణయాలతో రాష్ట్రంలో హాస్పిటాలిటీ రంగం మరింత బలపడే అవకాశం కనిపిస్తోంది.

# తిరుమలలో మే 1 నుంచి సిఫార్సు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు

తీసుకున్నట్లు తెలిపింది. సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు సిఫార్సు లేఖలు రద్దు చేస్తున్నట్లు పేర్కొంది.

**వీఐపీ బ్రేక్ దర్శనాల్లో మార్పు**

మే 1 నుంచి పరిశీలనాత్మకంగా వీఐపీ బ్రేక్ దర్శనాల్లో మార్పులు చేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు ఉదయం 6 గంటల నుంచి బ్రేక్ దర్శనాలు కల్పించనున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం మే 1 నుంచి జులై 15 వరకు అమలువుతందని పేర్కొంది.

# ఆకస్మిక వాతావరణ మార్పు..

ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల అకస్మికంగా వర్షాలు కూడా పడుతున్నాయి. ఈ వేళ, వాతావరణ శాఖ రెండు రాష్ట్రాలలో ఉన్న ప్రజలకి కొన్ని హెచ్చరికలు జారీ చేసింది.

**ఉష్ణోగ్రతలు మరియు వర్షాల బలమైన మార్పులు**

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. తాజాగా, గరిష్ట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు చేరినప్పుడు, సాధారణంగా వేసవి కాలంలో ఇలాంటి తీవ్రమైన వేడి అనుభవించటం సహజం. అయితే, తాజాగా వర్షాలు కురవడం, వాతావరణ మార్పును సూచిస్తున్నాయి. ప్రజలు తీవ్రమైన వేడి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వాతావరణంలోకి ఆకస్మిక వర్షాలు ప్రవేశించాయి.

**ఈదురుగాలులు మరియు వర్షాలకు హెచ్చరిక**

వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, రానున్న రెండు రోజుల పాటు వడగాలులు మరియు భారీ వర్షాలకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ వర్షాలు 30–60 కిలోమీటర్ల వేగంతో పడి, పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇలాంటి వాతావరణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

**తెలంగాణలో వాతావరణం**

ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన 50–60 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, ఆదిలాబాద్, కొమరంభీమ్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడవచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం, తెలంగాణలోని కొన్ని జిల్లాలలో వర్షాలు కురుస్తున్నాయి. ఉదాహరణకు, ఆదివారం ఉదయం నిజామాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి జిల్లాలలో వర్షం కురిసింది. ఇదే కాకుండా, ఉత్తర తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో వాడగలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

**ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ సూచనలు**

ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో వర్షాలు కురిపించే అవకాశం ఉంది. ఏపీలో, సోమవారం (రేపు) కూడా కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నాయి. ప్రత్యేకంగా, గరిష్టంగా మెదక్ లో 42.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వాతావరణ మార్పులకు సంబంధించి ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**వాతావరణంలో ఉన్న మార్పుల ప్రభావం**

ఈ అనూహ్య వాతావరణ మార్పుల ప్రభావం అనేక ప్రాంతాలలో కనిపిస్తోంది. ఉష్ణోగ్రతలు పెరగడం, వెంటనే వర్షాలు ప్రారంభం కావడం, వడగాలులు వీచడం వంటి పరిణామాలు ప్రజల జీవన శైలిపై ప్రభావం చూపుతున్నాయి. వాతావరణం మార్పులు తరచుగా అనూహ్య పరిస్థితులను తేవడంతో ప్రజలు మరింత సెక్యూరిటీ ప్రోటోకాల్‌ను పాటించాల్సిన అవసరం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆరోగ్య సంరక్షణ: తీవ్ర ఉష్ణోగ్రతలలో పండగలు, కృపలు, బారులు, అధిక వేడి వంటివి జాగ్రత్తగా నివారించాలి. వర్షం నుండి రక్షణ: వర్షం కురవటంతో చలికాలం వల్ల పెరిగే శీతల వాతావరణంలో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనవచ్చు. అందువల్ల, చల్లటి మరియు కిట్టా దుస్తులు ధరించడం మంచిది. ప్రకృతి విపత్తులపై అప్రమత్తం: వడగాలులు మరియు భారీ వర్షాలు రావడంతో, వరదలు మరియు జలజీవుల ప్రదుషణం జరుగవచ్చు. దానివల్ల రహదారుల మీద మరింత జాగ్రత్త అవసరం. రానున్న రెండు రోజులపాటు వాతావరణం అనేక మార్పులకు గురవుతోంది. పెద్ద ఉష్ణోగ్రతలతో పాటు వడగాలులు, వర్షాలు మరియు గాలుల వేగం పెరగడం ప్రజల రక్షణ కోసం మరింత జాగ్రత్త అవసరం.

# దండకారణ్యం దద్దరిల్లుతుంది

తెలుస్తోంది. అధికారులు ఈ సంఖ్యను ధ్రువీకరించాల్సి ఉంది. 20 వేల మందితో జల్లెడ కర్రెగుట్టల్లో దాదాపు 1000 మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. అందడంతో వారి కోసం దాదాపు 20 వేల మంది సిబ్బందితో అడవిని జల్లెడ పడుతున్నారు. బలగాలతో పాటు డ్రోన్‌లు, హెలికాప్టర్‌ల సహాయంతో మావోయిస్టులపై బాంబుల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం అందుతుంది. కర్రెగుట్టలపై భద్రతా బలగాల కాల్పులపై పౌర హక్కుల సంఘాలు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నాయి. కర్రెగుట్టనే ఎందుకు టార్గెట్.. కర్రెగుట్ట ప్రాంతం మావోయిస్టులకు బలమైన స్థావరంగా ఉంది. ముఖ్యం గా పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నంబర్ 1 ఇక్కడ ఎక్కువ గా సంచరిస్తుంటుంది. ఈ బెటాలియన్ మావోయిస్టు ల అత్యంత ప్రమాకరమైన సాయుధ విభాగాలలో ఒకటి... కర్రెగుట్ట తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉంది. ఇది మావోయిస్టుల కు శిక్షణ కార్యకలాపాలు నిర్వహించడానికి అను కూలమైన ప్రదేశం. ఈ ప్రాంతంపై నియంత్రణ సాధించడం వ్యూహాత్మకం గా ముఖ్యం అని పోలీసులు భావిస్తున్నారు.

# ఘనంగా నూకాంబికా అమ్మవారి నెల పండుగ మహోత్సవాలు..



విశాఖపట్నం ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జీవీఎంసీ 40వ వార్డు ఎకేసీ కాలనీలో వెలసియున్న నూకాంబికా అమ్మవారి నెల పండుగ మహోత్సవాలు ఆదివారం ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ధర్మకర్త వార్డు కార్పొరేటర్ డాక్టర్ గుండపు నాగేశ్వరరావు ఆయన ధర్మపత్ని గుండపు వెంకటలక్ష్మిలు ముఖ్య అతిధులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భారత్-పాక్ మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి?



**పహల్గామ్ ఉగ్రవాద సంఘటన తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య సంబంధాలు గణనీయంగా క్షీణించాయి. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేస్తే, భారత విమానాలకు గగనతలం ఇవ్వకూడదని పాకిస్తాన్ నిర్ణయించింది. రెండు దేశాలు సరిహద్దులో తమ బలగాలను పెద్ద ఎత్తున మోహరించాయి. సరిహద్దు అవతల నుండి వస్తున్న స్వరాలు.. పాకిస్తాన్‌కు చైనా పూర్తి మద్దతు ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తటస్థ కార్డు ఆడుతూ, భారత్-పాక్ రెండూ అమెరికాకు దగ్గరగా ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే, అమెరికా-చైనా వైఖరి ఏమిటి?**

అమెరికా సుంకాల భయం మొత్తం ప్రపంచాన్ని, ముఖ్యంగా చైనాను వెంటాడుతున్న తరుణంలో ఈ ప్రశ్న మరింత చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, చైనా %-% అమెరికా రెండింటికీ భారత మార్కెట్ అవసరం. రెండు దేశాలతో భారతదేశం ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. భారతదేశం చైనాతో వాణిజ్య లోటులో ఉంది. అమెరికాతో వాణిజ్య మిగులు ఉంది. అటువంటి పరిస్థితిలో, రెండు దేశాలకు భారతదేశం అవసరం. అటువంటి పరిస్థితిలో, ఇండో-పాక్ యుద్ధ సమయంలో, చైనా %-% అమెరికా, భారతదేశంతో తమ సంబంధాలను చెడగొట్టుకునే తప్పు చేయవంటున్నారు నిపుణులు. అది కూడా రెండు దేశాలు భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నప్పుడు. భారతదేశం, అమెరికా, చైనా మధ్య ఎలాంటి వాణిజ్యం కొనసాగుతుందో తెలుసుకుందాం.

### డ్రాగన్ రిస్క్ తీసుకుంటుందా..?

భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య వివాదంలో డ్రాగన్ ఎప్పటికీ బహిరంగంగా బయటపడదు. అలాగే, భారతదేశానికి హాని కలిగించే విధంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వదు. దీనికి ఒక ప్రధాన కారణం ఉంది. అది భారత్ %-% చైనా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పైగా ఉండటం. మనం గణాంకాలను పరిశీలిస్తే, 2025 ఆర్థిక సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %ఖూవి% 127.7 బిలియన్లుగా ఉంది. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో, ఈ వాణిజ్యం %ఖూవి% 118.4 బిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం నుండి చైనాకు ఎగుమతులు 14.5 శాతం తగ్గి 14.25 బిలియన్ %ఖూవి%లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 16.66 బిలియన్ %ఖూ% డాలర్లుగా ఉంది. అయితే, దిగుమతులు 2023-24లో 101.73 బిలియన్ డాలర్ల నుండి 2024-25లో 11.52 శాతం పెరిగి 113.45 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. 2023-24లో 85.07 బిలియన్ డాలర్లుగా ఉన్న చైనాతో వాణిజ్య లోటు గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 17 శాతం పెరిగి, 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం, చైనా భారతదేశానికి రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.

### భారత్‌లో వాణిజ్యం విస్తరించాలనుకుంటున్న చైనా

మరోవైపు, గల్వాన్ ఎన్‌కౌంటర్ తర్వాత రెండు దేశాల మధ్య వాణిజ్యం పెరిగినప్పటికీ, చైనా పెట్టుబడులలో భారీ తగ్గుదల కనిపించింది. అది దాదాపుగా అతితక్కువగా మారిందని చెప్పవచ్చు. అమెరికా సుంకాలు అమలు చేసినప్పటి నుండి, చైనా పరిస్థితి గణనీయంగా దిగజారింది. అమెరికా చైనాపై భారీ సుంకాలను విధించింది. అటువంటి పరిస్థితిలో, చైనా కళ్ళు మరోసారి భారత మార్కెట్‌పై పడ్డాయి. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి భారతదేశం విధించే ప్రతి షరతును అంగీకరించడానికి చైనా ఇప్పుడు సిద్ధంగా ఉంది. భారతదేశంలో చైనా కంపెనీలు చేసే ఏదైనా జాయింట్ వెంచర్‌లో, ఆ చైనా సంస్థకు మైనారిటీ వాటా ఉంటుందని భారతదేశం స్పష్టంగా చెబుతోంది. దీనిని చైనా కంపెనీలు అంగీకరించాయి. భారతదేశం కూడా అనేక ఇతర షరతులు విధించింది. అటువంటి పరిస్థితిలో, భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య జరుగుతున్న దౌత్య యుద్ధంలో చైనా జోక్యం చేసుకోకపోవచ్చంటున్నారు నిపుణులు.

### భారతదేశం %-% అమెరికా మధ్య వాణిజ్యం

మరోవైపు, భారతదేశం %-% అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్యం చిన్నదేం కాదు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం %-% అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %వి%131.84 బిలియన్లు. దీని అర్థం అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటం ఇది వరుసగా నాలుగో సంవత్సరం. గత ఆర్థిక సంవత్సరంలో, అమెరికాకు భారతదేశం ఎగుమతులు 11.6 శాతం పెరిగి 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే 2023-24లో ఇది 77.52 బిలియన్ డాలర్లుగా ఉంది. 2023-24లో 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్న దిగుమతులు 2024-25లో 7.44 శాతం పెరిగి 45.33 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో అమెరికాతో వాణిజ్య మిగులు 35.32 బిలియన్ డాలర్ల నుంచి 2023-24 నాటికి 41.18 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా.

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల తర్వాత, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. సుంకాల తర్వాత అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రపంచంలోనే మొదటి దేశం భారతదేశం కావచ్చు. రెండు దేశాలు తమ వాణిజ్యాన్ని %వి%500 బిలియన్లకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాయి. అటువంటి పరిస్థితిలో, అమెరికా భారతదేశానికి వ్యతిరేకంగా వెళ్లి పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే మూర?త్వానికి పాల్పడదంటున్నా ఆర్థిక నిపుణులు.

### చైనా, అమెరికాలతో పాకిస్తాన్ వాణిజ్యం

పాకిస్తాన్ %-% చైనా మధ్య వాణిజ్యం గురించి మాట్లాడుకుంటే, భారతదేశంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 2024లో, చైనా, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం %ఖూవి%23.1 బిలియన్లు, పాకిస్తాన్‌కు చైనా ఎగుమతులు %ఖూవి%20.2 బిలియన్లు, పాకిస్తాన్ నుండి దిగుమతులు %ఖూవి%2.8 బిలియన్లు. పాకిస్తాన్‌కు చైనా ఎగుమతులు ముఖ్యంగా బలంగా ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 17 శాతం పెరుగుతున్నాయి. ఈ వాణిజ్య వృద్ధిని సులభతరం చేయడంలో చైనా-పాకిస్తాన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (%జూఖీూా%), చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ (%జూజుజ%) కీలక పాత్ర పోషించాయి. మరోవైపు, 2024లో, పాకిస్తాన్ అమెరికాతో మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం %వి%7.3 బిలియన్లు, దీనిలో అమెరికా పాకిస్తాన్ నుండి %వి%5.1 బిలియన్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. %వి%2.1 బిలియన్ల విలువైన వస్తువులను ఎగుమతి చేసింది. 2024లో అమెరికాకు పాకిస్తాన్‌తో 3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యధిక వాణిజ్యం కలిగిన భారత్‌ను కాదని చైనా, అమెరికా దేశాలు పాకిస్థాన్ వైపు వెళ్తాయనుకోవడం పొరపాటు అవుతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# ఏడాది దాటినా.. ఏం చేస్తున్నారు..

ఎల్కతుర్తి, హైదరాబాద్ ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర సమితిగా తన ప్రస్థానం ప్రారంభించి. బీఆర్ఎస్ గా రూపాంతరం చెంది ఇప్పుడు 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది బీఆర్ఎస్ పార్టీ.. ఈ సందర్భంగా, వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 'రజతోత్సవ సభ' పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించారు. సభకు హాజరైన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అంటూ తనదైన శైలిలో ప్రసంగం ప్రారంభించారు. కాగా, తన ప్రసంగానికి ముందు, కాశ్మీర్‌లోని పహల్గామ్ బాధితులకు కేసీఆర్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మంది ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఒక క్షణం మౌనం పాటించారు. అనంతరం మాట్లాడిన కేసీఆర్, తాను ఒంటరిగా బయల్దేరి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించానని చెప్పారు. 25 ఏళ్ల క్రితం ఇదే గడ్డపై గులాబీ జెండాను ఎగురవేసినట్లు చెప్పారు. ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నమని.. పది సంవత్సరాలు అందరూ అశ్చరపోయేలా తెలంగాణను పాలించినట్లు ఆయన వెల్లడించారు. ఆనాడు కాంగ్రెస్, టీడీపీ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని.. మన నడిగడ్డలో అసెంబ్లీలో నిలబడి చంద్రబాబు నాయుడు తెలంగాణ పదాన్ని నిషేధించారని తెలిపారు. తాను మాత్రం.. పదవులను త్యాగం చేసినట్లు వెల్లడించారు. గతంలో అయినా, నేడు అయినా కాంగ్రెస్ పార్టీయే తెలంగాణలో నంబర్ వన్ విలన్ అని కేసీఆర్ అన్నారు. అనేక మంది బలిదానాలు, త్యాగాలతో తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో ఫేయిల్ అయ్యిందని కేసీఆర్ అన్నారు. హామీల పేరుతో ప్రజలను మోసం చేశారని సర్కారుపై కేసీఆర్ ఫైర్ అయ్యారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా ఏం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా రెండున్నరేళ్లు మాత్రమే సమయం ఉందని, అంతకు ముందే వారి మోసాలను బయటపెట్టాలని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ ఏ అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణను మళ్ళీ అద్భుతంగా తీర్చిదిద్దుతాం. ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన మాకు.. కాంగ్రెస్ సంగతి ఎంటో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జన ప్రభంజనం**

ఎల్కతుర్తి : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభా ప్రాంగణం.. జనసంద్రంగా మారింది. ఇసుకెస్తే రాలనంతగా జనం తరలివచ్చారు. సభా ప్రాంగణమంతా చీమల దండులా తలపిస్తోంది. సభా ప్రాంగణానికి దాదాపు నాలుగైదు కిలోమీటర్ల వరకు జనం బారులు తీరారు. ఇక సభా ప్రాంగణంలో కళాకారుల ఆటపాటలకు జనం ఉరకలేస్తూ.. ఉత్సాహంతో డ్యాన్సలు చేస్తున్నారు. తెలంగాణ పాటలతో గులాబీ సైనికులు, ప్రజలు ఊగిపోతున్నారు. గులాబీ జెండాలను రెపరెపలాడిస్తూ.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారు. ఇక ఎల్కతుర్తికి నలువైపులా.. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. జనాలు తమ వాహనాలను దిగి నడకదారిన ఎల్కతుర్తికి తరలివస్తున్నారు. . కేసీఆర్ ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి చేరుకోగానే.. జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లిపోయింది

**ఆపరేషన్ కగార్ ను ఆపండి %-% కేంద్రానికి కేసీఆర్ సూచన**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మావోయిస్టులను సమూలంగా ఏరి వేయడానికి చేపట్టిన 'ఆపరేషన్ కగార్ తక్షణమే ఆపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను, అమాయకులను ఊచకోత కోస్తున్నారని తెలిపారు. అధికారం చేతిలో ఉందని ప్రాణాలు తీసుకుంటూ పోవడం కరెక్ట్ కాదని అన్నారు.మావోయిస్టులు శాంతి చర్చలకు వస్తామని అంటున్నారని, వెంటనే కూంబింగ్, కాల్పులు ఆపి.. వారితో చర్చలకు ముందుకు రావాలని కేంద్రానికి సూచించారు. ఆపరేషన్ కగార్ ఆపి, శాంతి చర్చలు జరపాలని కోరుతూ తమ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు.

**నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ : కెసిఆర్**

ఎల్కతుర్తి :ఆనాడు కాంగ్రెస్, టీడీపీ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారు. మన నడిగడ్డలో అసెంబ్లీలో నిలబడి చంద్రబాబు నాయుడు తెలంగాణ పదాన్ని నిషేధించారని తెలిపారు.అలాగే, నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కేసీఆర్ అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదులు మన దేశ ప్రజలపై దాడి చేశారని, వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. . ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారని చెప్పారు. బీఆర్ఎస్ రజోత్సవ సభకు తరలివచ్చిన వారందరికీ వందనాలు తెలుపుతున్నానని అన్నారు.. కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం మరొకటి ఉండదని కేసీఆర్ చెప్పారు. వలసవాదుల వల్ల నలిగిపోతున్న తన భూమికి విముక్తి కల్పించాలని భావించానని, తెలంగాణకు విముక్తి కలిగించేందుకు ఒక్కడినే బయలుదేరానని తెలిపారు. అప్పట్లో తన గరించి కొందరు వెటకారంగా మాట్లాడారని అన్నారు అనేక మంది బలిదానాలు, త్యాగాలతో తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. అందరూ ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణను తీర్చిదిద్దుకున్నామని చెప్పారు.తెలంగాణను 1956లో బలవంతంగా ఆంధ్రతో జవహర్‌లాల్ నెహ్రూ కలిపారని అన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణిచివేసిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉధృతమైందని తెలిపారు





# పుడమితల్లిని రక్షించుకుందాం!

**పర్యావరణ పరిరక్షణకు మద్దతును ప్రదర్శించడానికి జరిగే వార్షిక కార్యక్రమాన్ని 'ధరిత్రీ దినోత్సవం' (ఎర్త్ డే) అంటున్నాం. ఈనాడు పర్యావరణ ఉద్యమాలకు మద్దతు ఇవ్వడానికీ, పర్యావరణ ప్రమాదాల గురించి అవగాహన కల్పించడానికీ ప్రపంచవ్యాప్తంగా 1970 ఏప్రిల్ 22 నుండి ఈ ఉత్సవాన్ని జరుపుకొంటున్నారు. ఈ 55వ వార్షిక దినోత్సవానికి ఎంపిక చేసిన విషయం 'మన శక్తి - మన గ్రహం'. ఈ సందర్భంగా 'భూమి మొదట - మిగిలినవన్నీ తరువాత' అనీ, 'ప్రపంచ వ్యాప్తంగా ఆలోచించి స్థానికంగా వ్యవహరించండి' అనీ పిలుపు ఇస్తు న్నారు. అంతేకాదు 'పరిశుభ్రమైన భూమి - ప్రకాశవంతమైన భవి ష్యత్' అని గుర్తు చేస్తున్నారు.**




భూమి ఉపరితలం 70 శాతం నీరు, 30 శాతం భూమి మాత్రమే కలిగి ఉంది. మహా సముద్రాలు, నదులు, సరస్సులు, హిమనీ నదాలు, సముద్రాల వంటివి ముఖ్యమైన నీటివనరులు. పర్వతాలు, కొండలు, పీఠ భూములు, మైదానాలు వంటివి ముఖ్యమైన భూరూపాలు. నీటిలో కానీ, నేలపై కానీ మానవునితో సహా వృక్షాలు, జంతువులు, కీటకాలు వంటి జీవులు లెక్కకు మించి జీవిస్తున్నాయి. భూమిని కాపాడుకోకపోతేఇందులో కొన్ని అదృశ్యం అయిపోయే ప్రమాదం ఉంది. శిలాజ ఇంధనాలు మాత్రమే మన గ్రహానికి శక్తి నివ్వగలవనే అబద్ధాన్ని సంవత్సరాలుగా కొన్ని శక్తులు మనకు చెబుతూనే ఉన్నాయి. కానీ శిలాజ ఇంధనాలు ప్రమాదకరమైన గ్రీన్‌హౌస్ వాయు ఉద్గా రాలకు ప్రధాన వనరులు. ఇవి గ్లోబల్ వార్మింగ్‌కు ప్రత్యక్షంగా దోహదం చేస్తాయి. ఫలితంగా శ్వాసకోశ సమస్యల నుండి కేన్సర్ వరకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

# పీఎస్ఆర్‌ను కస్టడీకి తీసుకున్న సీఐడీ అధికారులు

విజయవాడ, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులను (PSR Anjaneyulu) సీఐడీ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ముంబయి నటి కాదంబరీ జెత్వానీకి వేధింపుల కేసులో ఆయన నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల సీఐడీ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్ట్ చేసి విజయవాడలోని



జిల్లా జైలుకు తరలించారు. కోర్టు అనుమతించిన నేపథ్యంలో అధికారులు ఆదివారం ఉదయం ఆయన్ను కస్టడీకి తీసుకున్నారు. విజయవాడ జీజీహెచ్‌లో పీఎస్ఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. మూడు రోజుల పాటు సీఐడీ అధికారులు ఆయన్ను విచారించనున్నారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

సోమవారం 28 ఏప్రిల్ 2025

# మురుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు





**అమలాపురం, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బండారులంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మురుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్న గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు గారు, చింతా శంకరమూర్తి గారు, దంతులూరి వాసురాజు గారు, ఏకుల విజయ్ గారు ఆలయ కమిటీ ప్రతినిధులు బుట్టే నందికేశ్వర సిద్ధాంతి బల్ల వెంకటేశ్వరరావు బల్ల చక్రవర్తి కాశిన చినబాబు కొండ సత్యనారాయణ రాజు కాశిన బాబి మల్లవరపు ఏడుకొండలు వాసంశెట్టి రాధా తదితరులు పాల్గొన్నారులి

# మూడు టన్నుల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## కొత్తపేట పోలీసులు



**కొత్తపేట, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం పలివెల వంతెన సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో టాటా మ్యాజిక్ వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కడియం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం.

**కడియం, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




కడియం శాఖాగ్రంథాలయంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, విద్యార్థులకు ఏప్రిల్ 28, 2025 సోమవారం నుండి వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి శెట్టిపల్లి శ్రీదేవి నిర్మల తెలిపారు. ఈ శిక్షణ తరగతులు జూన్ 6, 2025 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ తరగతులలో విద్యార్థులకు కథలు, కధనాలు, సృజనత్మక కృత్యాల తో పాటు వివిధ అంశాలలో ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చుటకు ఉపాధ్యాయులు, చదువుకున్న వారు ముందుకు రావాలని, ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే గోరంట్ల...

**కడియం, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కడియం మండలం బుర్రిలంక గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన పి కొండరత్నం, ఎం.త్రివేణి కుటుంబాలను రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల స్థానిక కూటమి నాయకులు ఏర్పాటు చేసిన 30000/- రూపాయలు తన సొంత నిధులు 10000/- రూపాయలు, మొత్తం 40000/- రూపాయలను బాధిత కుటుంబాలకి అందించారు. అలాగే నిరాశ్యులైన కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇల్లు నిర్మించుకునేందుకు హౌసింగ్ లోన్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, వెలుగుబంటి రఘురాం, గట్టి సుబ్బారావు, బోడపాటి గోపి, పంతం గణపతి, గెడ్డం శివ, వారా రాము, మార్గాని ఏడుకొండలు, సత్తి వెంకటగిరి, కోమలి రామకృష్ణ, నునే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి

## స్కిల్ ఇండియా శిక్షణా ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



%యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు,ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కిల్ ఇండియా సౌజన్యంతో రావులపాలెం బాయ్స్ హైస్కూల్ లో నిర్వహించిన సౌర విద్యుత్ వినియోగ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్,ఎంపీ హరీష్ మదూర్ లతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు శిక్షణా ధ్రువ పత్రాలను మరియు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.వివిధ పథకాల ద్వారా యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్,ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు పటిష్ట చర్యలు

- రేబీస్ రహిత రాజమండ్రికి కృషి చేస్తున్నాం
- ఎబిసి సెంటర్లో రోజుకు 50 కుక్కలకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు
- ప్రతినెలా మొదటి శనివారం 200 కుక్కలకు యాంటి రేబీస్ వాక్సినేషన్
- సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి అధిక ప్రాధాన్యం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- క్వారీ మార్కెట్ సెంటర్‌లో రూ. 65.80 లక్షలతో నిర్మించిన ఏబీసీ సెంటర్ ప్రారంభం

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నగరంలో వీధి కుక్కల నియంత్రణకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వీధి కుక్కల నియంత్రణలో రాజమండ్రి ఎబిసి సెంటర్ రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. క్వారీ మార్కెట్ సెంటర్‌లోని ఎబిసి సెంటర్ నందు రూ. 65.80 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డు, ఆపరేషన్ థియేటర్‌ను ఆదివారం ఆయన ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, వీధి కుక్కల నియంత్రణకు కావాల్సిన చర్యలు తీసుకోలేదన్నారు. అయితే తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వీధి కుక్కల బెడద లేకుండా చేసేందుకు 101 కెనాల్స్ ద్వారా కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. గతంలో ఇన్ని కెనాల్స్ లేవని కూటమి అధికారంలోకి రాగానే ఎక్కడికక్కడ వీటి సంఖ్య పెంచామని ఆయన చెప్పారు. ఎబిసి సెంటర్ లో అన్ని మౌళిక సదుపాయాలు, వైద్య సిబ్బంది ఉన్నట్లు ఆయన చెప్పారు. మిగతా కార్పొరేషన్లలో ఇలా చేసినా రాజమండ్రి ఎబిసి సెంటరులో మాత్రం కుక్కల నియంత్రణకు అద్భుతమైన రీతిలో చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. గతంలో ఒక  ఆపరేషన్ థియేటర్ ద్వారా రోజుకు 20 నుంచి 25 కుక్కలకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేసేవారని సమస్య తీవ్రతను గుర్తించి ప్రస్తుతం రెండవ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి తద్వారా రోజుకు 50 వీధి కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఇక్కడి కుక్కలను అధికారులు, సిబ్బంది చాలా బాగా చూసుకుంటున్నారని, తిండి, తాగు నీరు ఇస్తున్నారని అభినందించారు. నగరంలో సుమారు 20 వేల వీధి కుక్కలు ఉన్నాయని, వాటి సంఖ్య పెరగకుండా, మరో వైపు వాటివల్ల ప్రజలకు ప్రమాదం లేకుండా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా ప్రతినెలా మొదటి శనివారం 200 కుక్కలకు యాంటి రేబీస్ వాక్సినేషన్ చేస్తున్నారని చెప్పారు. వేసవికాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడి తీవ్రతను గుర్తించి తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఒకవైపు ప్రజలను అప్రమత్తం చేస్తూ మరోవైపు కుక్కలకు యాంటి రేబీస్ వాక్సినేషన్ చేయడం, ఇంకోవైపు వాటి సంఖ్య పెరగకుండా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేయడం వంటి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఎక్కడ వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందో తమకు తెలియచేస్తే తక్షణం నివారణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నాయకులు రాచపల్లి ప్రసాద్, నల్లం శ్రీను, కొయ్యల రమణ, కండిపూడి శ్రీను, దుత్తరపు గంగాధర్, మొకమాటి సత్యనారాయణ, తురకల నిర్మల, నేమాలి శ్రీను, బొర్రా చిన్ని, బేసరి చిన్న, కవులూరి వెంకటరావు, సలాది ఆనంద్, మండల రవి, బూరా రమణ, మోతా నాగలక్ష్మి, బూరా కల్పల, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సోమవారం ఏప్రియల్ 28 న కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్

## ప్రజలు వారి సమస్యలను 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా ఫిర్యాదు చెయ్యవొచ్చు : కలెక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రతి సోమవారం ప్రజా సమస్యలు పరిష్కార  కోసం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ఏప్రియల్ 28 వ తేదీ సోమవారం యధావిధిగా కలక్టరేట్ , డివిజన్, మండల కేంద్రంలో, మునిసిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు   జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం  ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ ,  మండల కేంద్రంలో ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజలు వ్యయ ప్రయసలుపడి ప్రభుత్వ కార్యాలయాలకు వొచ్చి ఫిర్యాదు చెయ్యకుండా 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా తమ సమస్యలను తెలియ చేయడం ద్వారా కూడా పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియ చేశారు.  సత్వర పౌర సేవలను పొందేందుకు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ను తమ సెల్ ఫోన్లలో  నిక్షిప్తం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మే1 నుంచి నుంచి రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా, రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డిని ముఖ్యమంత్రిగా చేసే వరకు కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో సమిష్టిగా పార్టీని ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. మే 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎఐసిసి, పిసిసి పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాన్ని చేపడుతున్నామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ని రాష్ట్రంలో 95.4 శాతం మెరుగైన పనితీరుతో ప్రథమ స్థానంలో నిలపడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేసాయి. ఈనెల 25వ తేదీన విజయవాడలో రాష్ట్ర కాంగ్రెస్ ఆఫీస్ బేరర్లు, రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్కం ఠాగూర్, పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి సారధ్యంలో జరిగిన డిసిసి అధ్యక్షుల సమావేశంలో ఈ విషయాన్ని స్వయంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిల  ప్రకటించడం జరిగిందని టీకే వివరించారు. ఏపీసిసి అధ్యక్షురాలుగా షర్మిళ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఊపు వచ్చిందన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాలు ఎఐసిసి, పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం వల్లనే జిల్లాకు ప్రథమ స్థానం దక్కిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, తూర్పుగోదావరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహంగా పనిచేసే వారందరికి సముచిత స్థానం కల్పిస్తామని టీకే భరోసా ఇచ్చారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎఐసిసి సమావేశంలో చేసిన తీర్మానాల ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. బీజేపీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి హిందు రాజ్యాంగాన్ని తేవాలని కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ముస్లింలు, క్రైస్తవులను వేధింపులకు గురిచేస్తూ వారికి దేశంలో స్థానం లేకుండా చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను కాంగ్రెస్ అడ్డుకుని తీరుతుందన్నారు. మే 1వ తేదీ నుంమచి 30వ తేదీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమం నిర్వహిస్తామన్నారు. తూర్పుగోదావరి జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి కృషిచేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు టీకే కృతజ్ఞతలు తెలిపారు. మేడే సందర్భంగా 1వ తేదీన సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు పోస్టల్ శాఖ ద్వారా 10 లక్షల ప్రమాద భీమాను ఉచితంగా చేయిస్తామని, అయితే వారు కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఫీ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రానికి చేసేందేమీ లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ జమ్మూ కాశ్మీర్ వెళ్లి ఉగ్రదాడిలో గాయపడిన బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారని, మరే ఇతర నాయకులు అక్కడికి వెళ్లలేదని ఎద్దేవా చేసారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను మోదీ నియమించడానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేసారు. పిసిసి ఉపాధ్యక్షుడు సోడదాసి మార్టిన్ లూథర్ మాట్లాడుతూ ఏడు అంశాలతో రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం జరుగుతుందని, జిల్లా, నియోజకవర్గం, గ్రామస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ ను ఆదర్శంగా తీసుకుని పార్టీని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుని వెళ్లాలని పిసిసి సమావేశంలో సూచించారంటే డిసిసి అధ్యక్షుడు టీకేపై వారికి ఉన్న నమ్మకాన్ని తెలియచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రచార




కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్  డీసీసీ అధ్యక్షుడు టీకే అందుబాటులో లేని 15 రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన కో ఆర్డినేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు టీకేను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారత, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు జేటీ రామారావు, ఇన్‌చార్జ్‌లు తాడాల కొండ్రాజు, వై.శ్రీనివాస్ వడయార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్లా షరీఫ్, పార్టీ సీనియర్ నాయకులు ఎండి రఫీ, బెజవాడ రంగారావు, పట్నాల శ్రీనివాసరావు, మేడవరపు భద్రం దొర, దేవత సుధాకర్, చిన్నం మురళీకృష్ణ, శాఖ పుల్లారావు, బిల్డర్ బాబీ, కిశోర్‌కుమార్ జైన్, వివిధ మండలాల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, వివిధ విభాగాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాయి జిల్లా గుడిబండలో
# చిరుతల సంచారం

సత్యసాయి జిల్లా ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

శ్రీ సత్యసాయి జిల్లా గుడిబండ మండల కేంద్రం సమీపంలోని గ్రామాల్లో చిరుతపులుల సంచారం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. గ్రామానికి అత్యంత సమీపంలోని కొండ ప్రాంతంలో చిరుతలు గుంపులుగా సంచరిస్తున్న దృశ్యాలు ఇటీవల కాలంలో ఎక్కువయ్యాయని స్థానికులు తెలిపారు. దీనివల్ల గ్రామస్తులు రాత్రింబవళ్లు భయభ్రాంతులతో జీవిస్తున్నారు. కంటిమీద కునుకు లేకుండా రాత్రులు గడిపే పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి సమీపంలో ఉన్న కొండపైన మూడుచిరుతలు ఆవాసం ఏర్పరుచుకున్నాయని స్థానిక రైతులు చెబుతున్నారు. పగటిపూట చిరుతలు కొండపైని పొదల్లో విడచిపడి విశ్రాంతి తీసుకుంటే, రాత్రి సమయాల్లో గ్రామ పరిసరాల్లోకి వచ్చి ఆహారం కోసం సంచరిస్తున్నాయి. ముఖ్యంగా పశువులపై దాడులు జరుపుతూ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

**పశువులపై దాడులు**

గత కొన్ని వారాలుగా చిరుతలు పశువులపై దాడులు చేసి, వాటిని చంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. తమ ఆస్తి సమానమైన పశువులను కోల్పోయి రైతులు, పశుపోషకులు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. రోజువారీ ఉపాధికి అనుసంధానమైన పశుపాల ఉత్పత్తి తగ్గిపోవడం, జీవనోపాధిపై ప్రభావం పడటం వంటివి వాస్తవిక సమస్యలుగా మారాయి. చిరుతల భయం కారణంగా రైతులు పొలాలకు వెళ్లడంలో జంకుతున్నారు. ముఖ్యంగా తెల్లవారు జామున మరియు సాయంత్రం వేళల్లో వ్యవసాయ పనులకు వెళ్తే ప్రమాదం ఎదురయ్యే భయం పెరిగిపోయింది. తమ ప్రాణాలకు, పశువులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అటవీశాఖపై గ్రామస్థుల ఆగ్రహం**

ఈ సమస్యపై అటవీశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని గుడిబండ వాసులు ఆరోపిస్తున్నారు. చిరుతల సంచారంపై ఫిర్యాదు చేసినా అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని, శాశ్వత పరిష్కారం చూపడం లేదని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, చిరుతల బెడద నుంచి తమను కాపాడాలని, గ్రామంలో భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.




## పంచాయతీ ఫండ్స్‌లో
# రూ.50 లక్షలు మాయం..
## ముగ్గురి సస్పెన్షన్ !

చిత్తూరు, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పలమనేరు నియోజకవర్గం వి.కోట పంచాయతీలో భారీగా పంచాయతీ నిధులు మాయమయ్యాయి. ప్రజలు చెల్లించిన పన్నులను పంచాయితీ కార్యదర్శి, బిల్ కలెక్టర్, మరో కాంట్రాక్టు కార్మికుడు సొంతానికి వాడుకున్నారు. ఈ విషయమై జరిగిన ప్రాథమిక విచారణలో నిధులు స్వాహా నిజమని తేలడంతో ముగ్గరిని సస్పెండ్ చేస్తూ జిల్లా పంచాయితీ అధికారి సుధాకర్ ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శి యాదవపతి బిల్ కలెక్టర్ పృథ్వీ మరొక కాంట్రాక్ట్ కార్మికుడి కలిసి సుమారు 50 నిధులను స్వాహా చేశారని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ కు ఫిర్యాదులు అందాయి. ఈ విషయమై ప్రాథమిక విచారణ జరిపించారు. ఈ విచారణలో నిధుల స్వాహా నిజమని తేలింది. పంచాయతీ కార్యదర్శి యాదవపతి 16 లక్షలు స్వాహా చేసినట్లు తేలింది. అలాగే బిల్ కలెక్టర్ పృద్వి 33 లక్షల రూపాయలను సొంతానికి వాడుకున్నట్లు విచారణలో తేలింది. విచారణ తర్వాత పది లక్షల రూపాయలను పంచాయతీకి జమ చేసినట్లు సమాచారం. ఇందులో మరో కాంట్రాక్టు ఉద్యోగి కూడా ఉన్నట్లు తేలింది. ప్రాథమిక విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శి యాదవపతి, బిల్ కలెక్టర్ పృథ్వీలతోపాటు కాంటాక్ట్ కార్మికుడిని కూడా సస్పెండ్ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయమై శాఖా పరమైన విచారణకు ఆదేశించారు.

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి
# 9 రకాల బడులు



అమరావతి, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో 9 రకాల పాఠశాలలు రాబోతున్నాయి. అధికారులు ప్రాథమికంగా జాబితాను రూపొందించారు. ఇప్పటి వరకు ఉన్న 6 రకాల బడులు స్థానంలో 9 రకాల బడులు రానున్నాయి. ప్రాథమిక బడుల్లో 45మంది లోపు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 45మంది కంటే విద్యార్థులు ఎక్కువ ఉంటే తరగతికో టీచర్ను కేటాయిస్తారు. వీటిని ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా ఏర్పాటు చేస్తారు.

# తిరుపతిలో చెట్టుతొర్రలోని గుట్టును బయటపెట్టిన డ్రోన్

తిరుపతి, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తిరుపతి జిల్లా ఇటీవల పోలీసుల దృష్టికి వచ్చిన నాటుసారా వ్యాపారం నుండి ఓ ముఖ్యమైన విజయం సాధించింది. పోలీసులు ఎట్టకేలకు సారా తయారీ స్థావరాలను గుర్తించి వాటిపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రహస్యంగా చెట్ల చాటున సారా తయారుచేసి వాటిని చెట్టు తొర్రల్లో దాచిన ముఠాను గుర్తించడం పోలీసులకు పెద్ద సవాలుగా నిలిచింది. ఈ దాడి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, బాకరాపేట సీఐ ఇమ్రాన్ బాషా నాయకత్వంలో జరిగిందని పోలీసులు వెల్లడించారు. పోలీసుల ప్రత్యేక బృందం, ఈ స్థావరాలను గుర్తించడానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి, డ్రోన్ల సాయంతో ఆ ప్రాంతంలో సారా దాచిన స్థలాలను కనుగొన్నారు. యర్రవారి పాళ్యం మండలంలోని వేములవాడ గ్రామం, తలకోన వాటర్ కెనాల్ సమీపంలోని అడవులలో నాటు సారా నిల్వ చేయడం ఉన్నట్లు సమాచారాలు వచ్చాయి. వాటి ఆధారంగా,పోలీసులు అక్కడకి చేరుకుని దాచిన తొమ్మిది లీటర్ల నాటు సారాను స్వాధీనం





చేసుకున్నారు. ఈ దాడి ఆర్థికంగా, సామాజికంగా కూడా చర్చనీయాంశం అయింది. నాటు సారా తయారీ స్థావరాలపై స్మార్ట్ నిఘా విధానాలను ఉపయోగించడం, ఇకపై ఏ విధంగా పోలీసులు నాటుసారా వ్యాపారాన్ని అరికట్టగలరో అనే అంశంపై మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. పోలీసు అధికారులు తెలిపినట్లుగా, ఈ దాడిలో రెండు వ్యక్తులు అదుపులోకి తీసుకోబడ్డారు. వారు వేముల హనుమంతు మరియు మునిస్వామి అనే ఇద్దరు వ్యక్తులు. వీరు ఈ నాటు సారా వ్యాపారాన్ని నిర్వహించడంలో పాల్గొన్నట్లు గుర్తించారు. ఈ దాడి తర్వాత, పోలీసులు ఆ ప్రాంతంలో నాటు సారా వ్యాపారం జోరుగా జరుగుతున్నట్టు భావిస్తున్నారు. అదేవిధంగా, ప్రజలు కూడా ఈ వ్యవహారంలో చురుకుగా ఉండటంతో, పోలీసులు ఇంకా మరిన్ని చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇలాంటి చర్యలు ఇతర ప్రాంతాల్లో కూడా చేపట్టాలని పోలీసు శాఖ భావిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో సారా తయారీ స్థావరాలు పెరుగుతున్నాయని, దాంతో సంబంధించి మరిన్ని పరిశీలనలు, విచారణలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ దాడి తరువాత, తిరుపతి జిల్లా ప్రజలు కూడా నాటుసారా వ్యాపారంపై దృష్టి పెడుతున్నారని, అలాగే ఈ విధమైన వ్యాపారాలపై సమాజంలో అవగాహన పెంచడం అవసరమైందని పేర్కొన్నారు.

## హై-అలర్ట్ జోన్లు అంటూ ప్రచారం చేస్తే ..
# చర్యలు తీసుకుంటాం : ఏపీ డీజీపీ

విజయవాడ, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడబీ పహల్గామ్ ఉగ్రవాద చర్యకు దీటుగా స్పందిస్తోంది భారత ప్రభుత్వం. ఉగ్రవాదులను ఏరివేసే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పలువురు ఉగ్రవాదుల ఇళ్లను ఆర్మీ ధ్వంసం చేసింది. దాడికి పాల్పడిన వారిని ఎలాగైనా పట్టుకుని తీరుతామని భారత ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. దీంతో ఇండియా పాకిస్థాన్ బోర్డర్‌లో కూడా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే ఇదే తరుణంలో సోషల్ మీడియా వేదికగా కొన్ని వార్తలు షికార్లు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా దేశంలోని పలు ప్రాంతాలను కేంద్రం అలర్ట్ చేసినట్లు కొన్ని వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏపీతో పాటు తెలంగాణకు సంబంధించి 14 ప్రదేశాలను హై అలర్ట్ జోన్‌లుగా ప్రకటించరని, తదుపరి నోటీసులు వచ్చే వరకు ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపినట్లు ఓ పోస్ట్ వైరల్ అయ్యింది. అత్యవసరమైతే తప్ప ఈ ప్రాంతాలను సందర్శించకుండా ఉండాలని అధికారులు సూచించారని, ఒకవేళ అనివార్యంగా వెళ్లాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని తెలినట్లు నెట్టింట ఓ పోస్ట్ తెగ ట్రెండ్ అయ్యింది. అయితే ఇందులో ఏమాత్రం నిజం లేదని అధికారులు తేల్చి చెప్పారు. సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల పేరుతో కొందరు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను హై-అలర్ట్ జోన్లుగా ప్రకటించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు. హై అలర్ట్ జోన్ల గురించి భారత ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వంగానీ ఎలాంటి ప్రకటన చేయలేదని, ఇలాంటి వార్తలను ఎవరూ నమ్మొద్దని, తప్పుడు వార్తలు వైరల్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## క్రికెట్ మైదానంలో పిడుగుపాటు..
# ఇద్దరు విద్యార్థుల మృతి



కర్నూలు, ఏప్రిల్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కర్నూలు : జిల్లాలోని కౌతాలం మండలం, నదిచాగి, కత్రికి గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అయితే, కత్రికి గ్రామంలోని మైదానంలో కొంతమంది యువకులు క్రికెట్ ఆడుతున్నారు. అదే సమయంలో వర్షం కురవడంతో సమీపంలోని కిందికి వెళ్లారు. అదే సమయంలో, మైదానంలో పిడుగు పడటంతో ఇద్దరు విద్యార్థులు మరణించారు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. కత్రికి గ్రామానికి చెందిన అశోక్ (22), బాలయ్య (20) పిడుగుపాటుకు గురై మరణించారు. సెలవులకు ఇంటికి వచ్చిన తమ పిల్లలు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. ఇదే ఘటనలో నిరుపతి (14), గంగాధర (22) కూడా గాయపడ్డారు.

# విషపూరితమైన వాయువు ఉన్న బావిలో పడిన వ్యాన్... 10 మంది మృతి

**మధ్యప్రదేశ్ లో విషాదకర ఘటన**
**రోడ్డు పక్కన ఉన్న పాడుబడిన బావిలోకి**
**దూసుకెళ్ళిన వ్యాన్**
**ప్రమాద సమయంలో వ్యాన్ లో 13 మంది**

మధ్యప్రదేశ్ మధ్యప్రదేశ్‌లో అత్యంత విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న ఓ వ్యాన్ అదుపుతప్పి బావిలో పడిపోవడంతో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ పాడుబడిన బావిలో విషపూరితమైన వాయువు నిండి ఉండడమే వారి మృతికి కారణమని భావిస్తున్నారు. మంద్‌సౌర్ జిల్లాలోని కచారియా గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘోర దుర్ఘటన జరిగింది. ప్రమాద సమయంలో వ్యాన్‌లో మొత్తం 13 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే..



కచారియా గ్రామం మీదుగా వెళుతున్న వ్యాన్ డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో వ్యాన్ వేగంగా రోడ్డు పక్కకు దూసుకెళ్లి సమీపంలో ఉన్న ఓ పాడుబడ్డ బావిలో పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (%చీణ=ఖీ%) సహా ఇతర సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ప్రమాద వార్త తెలియగానే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జగదీశ్ దేవ్‌దా హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో ఇద్దరు పిల్లలతో సహా మొత్తం 13 మంది ఉన్నారని ఉప ముఖ్యమంత్రి జగదీశ్ దేవ్‌దా తెలిపారు. నలుగురు ప్రయాణికులు ఈదుకుంటూ సురక్షితంగా



బయటపడగలిగారని, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. బాధితులను కాపాడేందుకు ప్రయత్నించిన ఓ స్థానిక యువకుడు కూడా ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయినట్లు మంద్‌సౌర్ డీఐజీ మనోజ్ కుమార్ సింగ్ వెల్లడించారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య పదికి చేరిందని ఆయన ధృవీకరించారు. వ్యాన్ పడిపోయిన బావిలో విషపూరిత వాయువు ఉందని, ఇది సహాయక చర్యలకు తీవ్ర ఆటంకంగా మారిందని జగదీశ్ దేవ్‌దా పేర్కొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఇరాన్‌లో పేలుడు.. 25కు చేరిన మృతుల సంఖ్య



**ఇరాన్‌లో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 750 మంది తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నాయి. దక్షిణ ఇరాన్‌లోని ఓ ఓడరేవులో జరిగిన ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.**

ఇరాన్‌లోని అతిపెద్ద నౌకాశ్రయం సమీపంలో ఈ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఒక భవనం నేలకూలింది. దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది. దీంతో ఘటనాస్థలానికి సమీపంలో ఉన్న పాఠశాలలు, కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేశారు.

అయితే.. ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఇప్పటికే స్పష్టం చేశారు. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని కంటైనర్లు పేలడంతో ప్రమాదం జరిగిందని స్థానిక విపత్తు నిర్వహణ అధికారి మెహర్దాద్ హసన్జాదే చెప్పారు. ఈ ఘటన సంభవించడానికి అసలు కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# భారత్‌పై దాడికోసం 130 అణు బాంబులు

## పాక్ మంత్రి ప్రేలాపనలు

**భారత్‌పై దాడి చేసేందుకే 130 అణుబాంబులు సిద్ధంగా ఉంచినట్లు పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ బహిరంగ బెదిరింపులకు దిగారు. వీటితోపాటు ఘోరీ, షహీన్, ఘజ్నవి క్షిపణులు కూడా ఉన్నాయన్నారు. భారత్ సింధూ జలాలను నిలిపివేస్తే.. పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు దేశంలోని వివిధ రహస్య ప్రాంతాల్లో భద్రపర్చామని.. భారత్ కవ్విస్తే దాడికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.**



"మా వద్ద ఉన్న ఆయుధాలు, క్షిపణులు ప్రదర్శన కోసం కాదు. అణ్వాయుధాలను ఎక్కడ ఉంచామో ఎవరికీ తెలియదు. మా బాలిస్టిక్ క్షిపణులు మిమ్మల్ని (భారత్‌ను) లక్ష్యంగా చేసుకొంటాయి" అని అబ్బాసీ పేర్కొన్నారు.

పాకిస్థాన్ నుంచి ఎదురుకానున్న తీవ్ర పరిణామాలను న్యూదిల్లీ ఇప్పటికే అర్థం చేసుకుంటోందని అబ్బాసీ వ్యాఖ్యానించారు. రెండ్రోజులు గగనతలం మూసేస్తేనే భారత వైమానిక రంగం తీవ్ర గందరగోళంలో కూరుకుపోయిందన్నారు. మరో 10 రోజులు ఇలానే చేస్తే ఏకంగా భారత విమానయాన సంస్థలు దివాలా తీస్తాయని చెప్పారు. అంతేకాదు.. ఇబ్బందులు ఎదుర్కోవడానికి తామూ సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు.

అంతకు ముందురోజే పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసీఫ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఉగ్రవాదులకు మద్దతు, శిక్షణ, ఉగ్రసంస్థలకు ఆర్థిక సహకారం వంటి చెత్త పనులన్నీ పశ్చిమదేశాల కోసం చేశామని అంగీకరించారు. ఇది పొరపాటేనని, ఆ పర్యవసానాలతో తమ దేశం ఇబ్బందులకు గురవుతోందని వాపోయారు. జమ్మూకశ్మీర్ పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రదాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ 'స్కై న్యూస్' మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా "ఉగ్ర సంస్థలకు నిధుల సమీకరణ, ఉగ్రవాదులకు శిక్షణ, మద్దతు వంటివి పాక్ చాలాకాలంగా చేస్తోంది? దీనిపై మీ స్పందన ఏంటీ?" అని జర్నలిస్టు ప్రశ్నించారు. దీనికి ఖవాజా బదులిస్తూ.. "అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు మేం ఈ చెత్త పనులన్నీ చేస్తున్నాం. అయితే అది పొరబాటు అని అర్థమైంది. దానివల్ల పాక్ చాలా ఇబ్బందులు పడింది. సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో మేం చేరకపోయి ఉంటే.. పాక్‌కు తిరుగులేని ట్రాక్ రికార్డ్ ఉండేది. ఆపై 9/11 దాడుల తర్వాత ఇదే పరిస్థితి ఎదురైంది. పాక్‌లోని గత ప్రభుత్వాలు తప్పులు చేశాయని భావిస్తున్నాను" అని అన్నారు.

# పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు వరద హెచ్చరికలు..!



**పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు వరదల ముప్పు పొంచి ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. భారత్ వైపు నుంచి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరిగిపోయిందని స్థానికంగా ఉండే దునియా న్యూస్ పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడిపై చర్యల్లో భాగంగా భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ హఠాత్తుగా దిగువకు నీరు విడుదల చేసిందని పాక్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.**

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ సమీపంలో జీలం నదిలో నీటి మట్టం ఒక్కసారిగా కొన్ని అడుగులు పెరిగిపోయింది. దీంతో స్థానిక అధికారులు హట్టియాన్ బాలా అనే ప్రాంతంలో ఎమర్జెన్సీ ప్రకటించారు. అంతర్జాతీయ నీటి నిర్వహణ నిబంధనలకు ఇది విరుద్ధమని పేర్కొన్నారు. ఇది ముజఫరాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రజలను నదీ తీరంలోకి వెళ్లొద్దని మసీదుల నుంచి హెచ్చరించారు. ఈ నది అనంతనాగ్ జిల్లా మీదుగా ప్రవహించి చకోథి ప్రాంతంలో పీవోకేలోకి చేరుతుంది.

సీమాంతర ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఇవ్వడం లేదని తాము నమ్మేవరకు సింధూ జలాల ఒప్పందాన్ని పక్కన పెట్టేశామని భారత్ ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌లోని రిజర్వాయర్లలో పేరుకున్న బురదను తొలగించేందుకు దిగువకు నీటి విడుదలను ఈ ఒప్పందం ఆపుతుంది. ఎందుకంటే.. ఇప్పుడు నీరు దిగువకు విడుదల చేస్తే.. మళ్లీ నీరు నింపేందుకు ఆగస్టు వరకు ఎదురు చూడాల్సిందే. తాజాగా ఒప్పందం సస్పెన్షన్‌తో ఎప్పుడంటే అప్పుడు దిగువకు విడుదల చేసి.. తాజా నీటిని నింపుకొనే

# క్రిమియాను ఎప్పటికీ రష్యాలో భాగంగా గుర్తించం: ఉక్రెయిన్

**రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా, క్రిమియాపై రష్యా నియంత్రణను అమెరికా గుర్తించిందని.. ఇకపై క్రిమియా రష్యాతోనే ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల స్పష్టం చేశారు. తాజాగా ఈ విషయంపై ఉక్రెయిన్ స్పందిస్తూ..అమెరికా చేసిన శాంతి ప్రతిపాదనలో క్రిమియాపై రష్యా అధికారం ఉంటుందని పేర్కొనడం తమను షాక్‌కు గురిచేసిందని పేర్కొంది. క్రిమియాను తామెన్నటికీ రష్యాలో భాగంగా గుర్తించమని..అమెరికా ప్రతిపాదనను అంగీకరించబోమని తేల్చిచెప్పింది. అమెరికా ప్రతిపాదనకు అసలు అర్థమే లేదని జెలెన్‌స్కీ పార్టీ శాసనసభ్యుడు ఒలెక్సాండర్ మెరెజో? అన్నారు. క్రిమియాను రష్యా చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుందని..దానిని ఆ దేశానికి పూర్తిగా ఇచ్చేయడం అసాధ్యమని పేర్కొన్నారు.**



దీనికి తమ దేశ రాజ్యాంగంలో మార్పులు చేయాల్సి ఉంటుందని.. దేశవ్యాప్తంగా ప్రజల అంగీకారం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. క్రిమియాను వదులుకోవడం అంటే తమ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి రాజకీయ ఆత్మహత్యతో సమానమని అన్నారు. దీనివల్ల ఆయన భవిష్యత్తులో ఎన్నో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అంతే కాకుండా దీనిని తమ దేశంలో రాజద్రోహంగా పరిగణిస్తారని..ఉక్రెయిన్ ప్రభుత్వం ఎప్పటికీ అటువంటి చర్యలు తీసుకోదని అన్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు..ఉక్రెయిన్ ప్రభుత్వం రాజకీయంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పటికీ తాము ఈ పోరాటాన్ని ఎన్నటికీ ఆపబోమని ఉక్రెయిన్ సైనిక అధికారులు పేర్కొన్నారు. ఈ యుద్ధం వల్ల ఎందరో సైనికులు ప్రాణాలు కోల్పోయారని..వారి త్యాగాలకు ఫలితం కచ్చితంగా తమ దేశ ప్రజలకు దక్కాలని అన్నారు.

దక్షిణ ఉక్రెయిన్‌లో నల్ల సముద్రం వెంబడి ఉన్న క్రిమియా.. వ్యూహాత్మక ప్రాంతం. 2014లో రష్యా దానిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశంపై మాట్లాడిన ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని చెప్పారు. అయితే, ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్ (%లాబ్ఆఅ%)కు సూచించారు. శనివారం వాటికన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమైన అనంతరం ట్రంప్ రష్యా అధ్యక్షుడిపై విరుచుకుపడ్డారు. పుతిన్‌కు యుద్ధం ఆపాలన్న ఉద్దేశం ఉన్నట్లు కనిపించడం లేదన్న విషయం తనకు అర్థమవుతోందని అన్నారు.

# పహల్గాం దాడిని చిత్రీకరించిన రీల్స్ వీడియోగ్రాఫర్

## కీలక ఆధారం ఎన్ఐఏ చేతికి

**పహల్గాం దాడికి సంబంధించిన అత్యంత కీలక ఆధారమైన ఓ వీడియో ఇప్పుడు ఎన్ఐఏ చేతికి వచ్చింది. బైసరన్‌కు వచ్చే టూరిస్టుల కోసం రీల్స్‌ను చిత్రీకరించే ఓ స్థానిక వీడియో గ్రాఫర్ ఈ దాడి మొత్తాన్ని కెమెరాలో బంధించాడు. దాడి జరిగే సమయంలో అతడు ఓ చెట్టుపై దాక్కొని మొత్తాన్ని చిత్రీకరించాడు. ఆ వీడియోల ఆధారంగా జరిగిన దారుణాన్ని ఓ వరుసక్రమంలో తెలుసుకొనేందుకు జాతీయ దర్యాప్తు సంస్థకు కీలకంగా మారాయి.**

ఉగ్రవాదులు రెండు గ్రూపులుగా విడిపోయి లోయలో వేర్వేరు దిక్కుల నుంచి కాల్పులు జరిగినట్లు అధికారులు గుర్తించారు. తొలుత ఇద్దరు ఉగ్రవాదులు సందర్శకులను ముస్లిం మతాచారాన్ని పాటించమని బెదిరించారు. ఆ తర్వాత దాదాపు నలుగురిని కాల్చి చంపారు. దీంతో ఒక్కసారిగా భయాందోళనలు మొదలయ్యాయి. సందర్శకులు తలోదిక్కులకు పారిపోగా.. జిప్‌లైన్ అనే ప్రదేశం నుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి కాల్పులు మొదలుపెట్టారు.

"ఈ ఫొటోగ్రాఫర్ ప్రాణాలు కాపాడుకోవడానికి పరిగెత్తి.. తూటాలను తప్పించుకోవడానికి చెట్టు కొమ్మపై దాక్కొన్నాడు. ఆ తర్వాత మొత్తం చిత్రీకరించాడు" అని ఓ సీనియర్ అధికారి వెల్లడించాడు. జాతీయ దర్యాప్తు సంస్థ అతడిని ప్రశ్నించి ఆధారాలు సేకరించింది. ఉగ్రవాదులు, వారికి సహకరించిన ఓవర్ గ్రౌండ్ వర్కర్లను గుర్తించేందుకు ఈ వీడియో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఉగ్రవాదులు స్థానికుల నుంచి రెండు ఫోన్లు కూడా లాక్కొనట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. వీటిల్లో ఒకటి సందర్శకుడిది కాగా.. రెండోది స్థానికులది. ఇప్పుడు వాటిని ట్రాక్ చేసేందుకు యత్నిస్తున్నారు. వీటి ఆధారంగా ఉగ్రవాదుల ప్రస్తుత లొకేషన్లు కూడా కనుగొనే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దాడి తర్వాత నుంచి అవి స్విచ్ఛాఫ్ అయినట్లు గుర్తించారు. ఇక ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఎం4 రైఫిల్ ఖాళీ తూటాలను గుర్తించారు.



# అరేబియా సముద్రంలో యాంటీ షిప్ మిసైల్స్‌ను పరీక్షించిన భారత్..!

**ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగానే అరేబియా సముద్రంలో నౌకా విధ్వంసక క్షిపణులను పరీక్షించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడంతో సన్నద్ధతను పరీక్షించుకునేందుకు వీటిని ప్రయోగించింది. సముద్ర జలాల్లో ఎప్పుడైనా.. ఎక్కడైనా భారత ప్రయోజనాలను కాపాడేందుకు ఇండియన్ నేవీ సిద్ధమని ప్రకటించింది.**



మూడ్రోజుల క్రితమే భారత్ ఇదే సముద్రంలో మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎంఆర్-ఎస్ఏఎం)తో సీ స్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించింది. గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది.

సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీ స్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
ఏప్రిల్ 28,
సోమవారం 2025


# మయాంక్ రీఎంట్రీ ఖాయమే



వేగవంతమైన పేసర్ మయాంక్ యాదవ్ ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎట్టకేలకు తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైపోయాడు. గాయం కారణంగా ఆరు నెలల నుంచి ఆటకు దూరమైన అతడు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో కోలుకుని వచ్చాడు. ముంబయి ఇండియన్స్‌తో ఇవాళ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌తో ఐపీఎల్ పునరాగమనం చేస్తాడని ఇప్పటికే లఖ్‌నవూ హింట్ ఇచ్చింది. సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్టు చేసింది. "అత్యంత భయంకరమైన శైలిని మీరు చూడబోతున్నారు" అంటూ క్యాప్షన్ ఇచ్చింది.

**కెప్టెన్‌గా పంత్ మెరుగువుతున్నాడు: మార్ష్**

ప్రస్తుత సీజన్‌లో లఖ్‌నవూ ఐదు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఆ జట్టు సారథి రిషభ్ పంత్ మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేదు. కెప్టెన్సీలోనూ కొన్నిసార్లు తడబాటుకు గురయ్యాడు. అయితే, సారథ్యంలో పంత్ మెరుగవుతున్నాడని ఆ జట్టు ఓపెనర్ మిచెల్ మార్ష్ వ్యాఖ్యానించాడు. "రిషభ్ పంత్ కుర్రాడే. కెప్టెన్సీలో రోజు రోజుకూ మెరుగవుతున్నాడు. అతడి సారథ్యంలో తప్పకుండా లఖ్‌నవూ దూసుకుపోతుంది. నాయకత్వం విషయంలో ఎలాంటి ఇబ్బందిలేదు" అని పేర్కొన్నాడు.

# సాబ్లేకు పదమూడో స్థానం



షామెన్ (చైనా): షామెన్ డైమండ్ లీగ్ అథ్లెటిక్స్ మీట్‌లో భారత స్టార్ అవినాశ్ సాబ్లే నిరాశపరిచాడు. పురుషుల 3 వేల మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో అతడు 13వ స్థానంలో నిలిచాడు. శనివారం జరిగిన రేసులో సాబ్లే 8 నిమిషాల 22.59 సెకన్లలో లక్ష్యాన్ని చేరాడు. ఇదే రేసులో ఒలింపిక్ ఛాంపియన్ సౌఫిన్ బక్కాలి (మొరాకో)కు షాక్ తగిలింది. ఇథియోపియా రన్నర్ శామ్యూల్ ఫిరెవూ (8 నిమిషాల 5.61 సెకన్లు) స్వర్ణాన్ని ఎగరేసుకుపోయాడు. సౌఫిన్ (8 నిమిషాల 6.66 సె) రజతంతో సరిపెట్టుకున్నాడు. సిమోన్ కిప్రాప్ (కెన్యా, 8 నిమిషాల 7.12 సె) కాంస్యం దక్కించుకున్నాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పదకొండో స్థానంలో నిలిచిన సాబ్లే.. ఇప్పటికే ఈ ఏడాది సెప్టెంబర్‌లో టోక్యో వేదికగా జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించాడు.

# 'ఆ పెవిలియన్ స్టాండ్ నాది'..

## కేఎల్‌పై కోహ్లీ రివెంజ్ టైమ్: సంజయ్ బంగర్





దిల్లీ క్యాపిటల్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఇవాళ మ్యాచ్ జరగనుంది. దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఇరు జట్లూ తలపడనున్నాయి ఈ మైదానం ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లీ హోంగ్రౌండ్. అక్కడ అతడి పేరిట ఓ స్టాండ్ కూడా ఉంది. ఇప్పుడు ఇదే మైదానంలో ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. ఇందులో పెద్ద విశేషం ఏముందంటారా? ఇదే ఐపీఎల్ సీజన్‌లో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ - డీసీ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. అందులో దిల్లీ గెలిచింది. కేఎల్ రాహుల్ విజయం అనంతరం చేసుకున్న సంబరాలు వైరల్‌గా మారాయి. ఇది నా అడ్డా అంటూ బ్యాట్‌తో మైదానంలో సర్కిల్ గీసి కాంతారా స్టైల్‌లో అతడు చేసుకున్న సంబరాలు హైలైట్‌గా నిలిచాయి. ఇప్పుడు కేఎల్‌పై విరాట్ తనదైన శైలిలో 'రివెంజ్' తీర్చుకుంటాడని మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ వ్యాఖ్యానించాడు.

"ఈసారి ఆర్సీబీ దూకుడుగా ఉంది. విరాట్ కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడు. కోహ్లీకి దిల్లీ సొంత మైదానం. ఈసారి తప్పకుండా డీసీపై ప్రతీకారం తీర్చుకుంటాడని భావిస్తున్నా. అలాగే కేఎల్ రాహుల్‌కు కౌంటర్ ఇవ్వడం ఖాయం. 'మీరు కూర్చున్న పెవిలియన్ స్టాండ్ నాది.. ఇక్కడ బాస్ నేనే' అని నిరూపించేందుకు కోహ్లీ ప్రయత్నిస్తాడు" అని బంగర్ వ్యాఖ్యానించాడు.

**గెలిచినవారు ప్లేఆఫ్స్‌నకు చేరువగా..**

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో దిల్లీ (12), బెంగళూరు (12) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇప్పుడీ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ప్లేఆఫ్స్‌నకు మరింత చేరువుతుంది. అప్పుడు 14 పాయింట్లు ఖాతాలో ఉంటాయి. దిల్లీకి 9వ మ్యాచ్ కాగా.. బెంగళూరుకు 10వ మ్యాచ్. బయటి మైదానాల్లో అన్ని మ్యాచుల్లోనూ గెలిచిన ఆర్సీబీ మరోసారి అదే జోష్ ప్రదర్శిస్తే తిరుగుండదు. అలాగని దిల్లీని తక్కువ అంచనా వేయడానికి లేదు. అన్ని విభాగాల్లో నాణ్యమైన క్రికెట్ ఆడుతూ ప్రత్యర్థులపై పైచేయి సాధిస్తోంది.

# రోహిత్ అదరగొట్టేస్తాడని ముందే చెప్పా: పొలార్డ్



ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆడిన మొదటి ఆరు మ్యాచుల్లో రోహిత్ శర్మ పరుగులు చేసేందుకు ఇబ్బంది పడ్డాడు. దీంతో ఇంకా ఎందుకు అతడిని కొనసాగిస్తున్నారనే ప్రశ్నలూ తలెత్తాయి. వాటికి బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ సమాధానం ఇచ్చాడు. ఆ తర్వాత రెండు మ్యాచుల్లో రోహిత్ వరుసగా హాఫ్ సెంచరీలు సాధించి అదరహో అనిపించాడు. ప్లేఆఫ్స్ రేసులోకి జట్టు దూసుకొచ్చింది. తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో ముంబయి ఇండియన్స్ తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో పొలార్డ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గతంలో తాను చెప్పిన మాటలను గుర్తు చేశాడు.

**'ఆ పెవిలియన్ స్టాండ్ నాది'.. కేఎల్‌పై కోహ్లీ రివెంజ్ టైమ్: సంజయ్ బంగర్**

"నా జ్ఞాపకశక్తిపై నాకు నమ్మకం ఎక్కువ. ఈ లీగ్ ప్రారంభానికి ముందు చాలా మంది రోహిత్ ఆటపై భిన్నమైన ప్రశ్నలు సంధించారు. ఇక్కడే కూర్చొని తప్పకుండా మనం అతడిని ప్రశంసిస్తామని చెప్పా. మాకు ఎప్పుడూ హిట్‌మ్యాన్‌పై నమ్మకం ఉంది. కుదురుకోవడానికి కాస్త అవకాశాలు ఇస్తుండాలనేది నా ఉద్దేశం. కెరీర్‌లో ఒడుదొడుకులు సహజం. అలాంటప్పుడు కాస్త ఆత్మవిశ్వాసం అందించాలి. సుదీర్ఘంగా ఆడుతున్నవారికి ఇదేమీ పెద్ద సమస్య కాదు. అభిమానుల నుంచి ఇంకాస్త అదనపు మద్దతు అవసరం. ఈ విషయంలో ముంబయి ఇండియన్స్ ఎప్పుడూ ముందుంటుంది. ఇప్పుడు చూడండి మనం రోహిత్‌ను ప్రశంసిస్తున్నాం. వరుసగా నాలుగు మ్యాచుల్లో గెలవడంలో అతడిది కీలక పాత్రే" అని పొలార్డ్ వెల్లడించాడు.

**మా డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం చాలా బాగుంది..**

"ఇప్పుడున్న మా డ్రెస్సింగ్ రూమ్‌తో చాలా హ్యాపీగా ఉన్నాం. ఆరంభం నుంచీ ఇలానే ఉన్నాం. మధ్యలో ఏదో జరిగిపోయిందని హెడ్‌లైన్లలో వార్తలు కోసం తప్పితే మరే సమస్యా లేదు. ఈ టోర్నీలో మా బ్యాటింగ్ యూనిట్ మొత్తం వివిధ సందర్భాల్లో రాణించింది. ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి బాధ్యత తీసుకుంటున్నారు. కొంతమందికి అవకాశాలు ఇవ్వలేకపోతున్నాం. అందుకోసం ప్రయత్నిస్తాం. కేవలం వ్యక్తిగత ప్రదర్శనలపైనే ఆధారపడం. రోహిత్, సూర్య, హార్దిక్.. ఇలా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అందిస్తేనే జట్టు విజయాలు సాధిస్తుందని భావిస్తాం" అని పొలార్డ్ వ్యాఖ్యానించాడు.

# ఇలా అయితే పంజాబ్ టైటిల్ గెలవదు.. కోచ్ తీరుపై తీవ్ర విమర్శలు



పంజాబ్ కింగ్స్, కోల్‌కతా ల మధ్య శనివారం జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఇరు జట్లూ చెరొక పాయింట్‌ను పంచుకున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (83బీ 49 బంతుల్లో 6x4, 6x6), ప్రియాంశ్ ఆర్య (69బీ 35 బంతుల్లో 8x4, 4x6) చెలరేగడంతో.. ఓ దశలో పంజాబ్ 230 పరుగులు చేసేలా కనిపించింది. అయితే.. వీరు పెవిలియన్ చేరిన అనంతరం స్కోరు నెమ్మదించింది. ఇందుకు హెడ్‌కోచ్ పాంటింగ్ తీసుకున్న నిర్ణయాలే కారణమంటూ పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

**ఎవరూ ఆడకపోతే ఏం చేస్తాం.. ధోని నిస్సహాయత**

ప్రియాంశ్ ఆర్య, ప్రభుసిమ్రాన్ ఔట్ అయిన అనంతరం.. ధాటిగా ఆడే శశాంక్ సింగ్, నేహల్ వదేరాలాంటి ఆటగాళ్లను కాకుండా పెద్దగా ఫామ్‌లోలేని ఆటగాళ్లను బ్యాటింగ్‌కు పంపారు. నంబర్ 4 స్థానంలో గ్లెన్ మ్యాక్స్‌వెల్, నంబర్ 5 స్థానంలో యన్‌సన్ వచ్చాడు. వీరు పరుగులు చేయలేక ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో కోచ్ తీరుపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. భారత బ్యాటర్లకంటే.. విదేశీ ప్లేయర్లపైనే పాంటింగ్ నమ్మకం పెటుకున్నాడని మండిపడ్డాడు. ఇండియన్ ప్లేయర్స్‌పై నమ్మకం చూపించకపోతే.. ఈ ఏడాది పంజాబ్ టైటిల్ గెలవలేదని తీవ్ర విమర్శలు చేశాడు. "కోల్‌కతాపై వారి బ్యాటింగ్ తీరును చూసిన అనంతరం.. ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ ట్రోఫీ గెలవలేదని నాకనిపిస్తోంది. ఫామ్‌లో ఉన్న బ్యాటర్లు నేహల్ వదేరా, శశాంక్ సింగ్‌లపై కోచ్ నమ్మకం ఉంచలేదు. వారిని బ్యాటింగ్‌కు పంపించలేదు. బదులుగా విదేశీ ఆటగాళ్లను నమ్మాడు. అయితే వారు ఏ మాత్రం రాణించలేదు. ఇక్కడ భారత ఆటగాళ్లపై కోచ్‌కు నమ్మకం లేకపోవడం స్పష్టంగా కనిపించింది. అతడు ఇదే పద్ధతిని కొనసాగిస్తే.. టాప్ 2లో నిలిచినప్పటికీ.. పంజాబ్ కింగ్స్ టైటిల్‌కు దూరమవుతుంది" అని తివారీ ఎక్స్‌లో తన అభిప్రాయాన్ని పోస్టు చేశాడు. ప్రభుసిమ్రన్.. 15వ ఓవర్లో వైభవ్ అరోరా బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు. అప్పటికీ టీమ్ స్కోరు రెండు వికెట్ల నష్టానికి 160 వద్ద ఉంది. దీంతో పంజాబ్ భారీ స్కోరు చేయడం ఖాయమని అంతా భావించారు. అయితే.. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మ్యాక్స్‌వెల్ తన పేలవ ఫామ్‌ను కొనసాగించి.. ఎప్పటిలాగే షాట్లు ఆడటంలో ఇబ్బందిపడ్డాడు. 7 పరుగులే చేసి వరుణ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. అనంతరం వచ్చిన యన్‌సెన్ కూడా ఏడు బంతుల్లో మూడు పరుగులే చేసి ఔటయ్యాడు.




# త్రీడీలో చిరు సూపర్ హిట్ సినిమా' జగదేక వీరుడు - అతిలోక సుందరి'

**35 సంవత్సరాల తరువాత 'జగదేక వీరుడు %-% అతిలోక సుందరి' 3%ణ% విడుదల**

1990 మే 9న చిరంజీవి మరియు శ్రీదేవి జంటగా నటించిన, కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో రూపొందిన 'జగదేక వీరుడు %-% అతిలోక సుందరి' చిత్రం తెలుగు సినిమా ప్రపంచంలో అత్యంత విశేషమైన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రం ఆడియన్స్లో బ్లాక్ బస్టర్ హిటు సాధించింది, అదేవిధంగా తెలుగు సినిమా పరిశ్రమలో తన ప్రత్యేకతను ముద్ర వేసింది. అయితే, ఈ సినిమాకు సంబంధించి ఒక విశేషమైన అప్డేట్ ఇప్పుడు అందరికీ సర్ప్రైజ్ గా మారింది. 35 సంవత్సరాల తరువాత, అదే మే 9న ఈ చిత్రం త్రీడీ (3%ణ%) లో విడుదలకాబోతుంది! 'జగదేక వీరుడు %-% అతిలోక సుందరి' చిత్రం విడుదలైనప్పటి నుండి ఈ చిత్రం యొక్క విజయం అనేది కేవలం సినిమా టెక్నికల్ విలువలు మాత్రమే కాదు, అశ్వనీదత్ ప్రొడక్షన్ వాల్యూస్, కె. రాఘవేంద్రరావు దర్శకత్వ ప్రతిభ మరియు ఇళయరాజా సంగీతం ప్రధాన పాత్రను పోషించాయి. ఈ సినిమా విడుదలైనప్పుడు ఆంధ్రప్రదేశ్ అంతటా అలజడి సృష్టించిన ఈ సినిమా, చిరంజీవి అభిమానులకు పండగలా మారింది. ఈ చిత్రం అద్భుతమైన విజయం సాధించి, ఇంకా ఈ దశాబ్దం తరువాత కూడా సినిమాటోగ్రఫీ, సంగీతం మరియు ఆర్టిస్టిక్ విలువల్లోను టాప్ లెవల్ లో నిలిచింది. ఈ 3D రిలీజ్ పై అశ్వనీదత్ సమర్పణలో వైజయంతి మూవీస్ సంస్థ ప్రకటించినట్టు, ఈ సినిమా 35 సంవత్సరాల ప్రయాణం పూర్తి చేసిన సందర్భంలో 2025 మే 9న 2D మరియు 3Dలో ఒక ప్రత్యేక రీ రిలీజ్ చేయబడుతుంది. ఈ మేరకు అశ్వనీదత్ మీడియాతో మాట్లాడుతూ, "ఈ సినిమాను కొత్తగా 3Dలో చూడడం చిరంజీవి అభిమానులకు ఒక ప్రత్యేక అనుభవంగా మారుతుంది. 3D వర్షన్ లో చిత్రంలోని విజువల్ ఎఫెక్ట్స్, కథా హైలైట్స్ అంగీకరించదగిన రీతిలో కొత్తగా చూడవచ్చు," అని చెప్పారు.

**చిరంజీవి - శ్రీదేవి జంట: అనన్యమైన రసమయ అనుబంధం**

'జగదేక వీరుడు – అతిలోక సుందరి' చిత్రం చిరంజీవి మరియు శ్రీదేవి జంటకు సుస్థిరమైన గుర్తింపు కలిగించింది. ఇద్దరి జంట క్యారెక్టర్లు ప్రేక్షకులను ఎప్పటికీ ఆకట్టుకునేలా చేసి, ఈ చిత్రాన్ని ఇప్పటికీ ఎన్నో ప్యాషన్లతో మెమొరబుల్ మేకింగ్ గా నిలిపాయి. చిత్రంలో శ్రీదేవి "అతిలోక సుందరి"గా ప్రదర్శించబడినట్లు, చిరంజీవి "జగదేక వీరుడు"గా తన యాక్షన్, లవ్, ఫాంటసీ ఫీల్స్ తో ప్రేక్షకులను అలరించారు.

**ఈసారి 3%ణ% అనుభవం: కొత్త దృష్టికోణం**

1990లో విడుదలైన ఈ చిత్రం అప్పటి టెక్నాలజీ పరిమితులను దాటి ప్రజలకు సోషియో–ఫాంటసీ జానర్ లో ఉన్న కథను అందించింది. అప్పుడు బ్లాక్ బస్టర్ హిటుగా నిలిచిన ఈ చిత్రం, ఇప్పుడు 3D వర్షన్ ద్వారా వాటి కొత్త ప్రయోజనాలను చూడవచ్చు. 3Dలో కొత్తగా సినిమాటోగ్రఫీ, సంగీతం, స్పెషల్ ఎఫెక్ట్స్ ఇంతకు ముందు చూడని కొత్త రూపంలో ఆకట్టుకోవచ్చు. ఈ చిత్రానికి సీక్వెల్ కోసం గత కొద్ది సంవత్సరాలుగా చర్చలు సాగుతున్నాయి. చిరంజీవి తనయుడు రామ్ చరణ్, శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ తో ఈ సీక్వెల్ చేయాలని అశ్వనీదత్ భావించారు. అయితే, అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

**ప్రస్తుత వాతావరణంలో: మే 9న విడుదల**

ఈ ఏడాది 2025 మే 9న, 'జగదేక వీరుడు – అతిలోక సుందరి' 3D విడుదలతో పాటు మరో అనేక సినిమాలు కూడా విడుదల కానున్నాయి. అందులో రవితేజ 'మాస్ జాతర', శ్రీవిష్ణు 'సింగిల్', సమంత 'శుభం' వంటి సినిమాలు ఉన్నాయి. అయితే, చిరంజీవి అభిమానులకు ఈ 3D అనుభవం ఒక సూపర్ హిట్ అందిస్తుందని, కొత్తగా చూడగలగడం పండగ తరహాలో ఉంటుంది.

**చిరంజీవి అభిమానులకు శుభవార్త**

'జగదేక వీరుడు – అతిలోక సుందరి' 3D విడుదల సినిమాను ఈ రోజు, 35 సంవత్సరాల తరువాత చూడడం చిరంజీవి అభిమానులకు ఆత్మగౌరవంగా మారుతుంది. తమ అభిమాన హీరోతో మరొకసారి థియేటర్లలో 3%ణ%లో కనెక్ట్ అవడం ఈ సినిమా పై అభిమానుల ఆశలు పెరిగిపోయాయి.



# చీరకట్టులో మైమరిపిస్తున్న 'రెట్రో' బ్యూటీ!

సూర్య ప్రధాన పాత్రలో, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం రెట్రో. ఈ యాక్షన్ లవ్ స్టోరీ మే 1న విడుదల కానుంది. ముద్దుగుమ్మ పూజా హెగ్డే ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఇదిలా ఉంటే, నటి పూజ ఇటీవల ఈ సినిమా ప్రమోషన్లను తనదైన శైలిలో ప్రారంభించింది. చీరలో మెస్మరైజ్ చేస్తూ, రెట్రో మూవీ లుక్స్‌తో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది పూజ.



# శుభం మూవీ ట్రైలర్ విడుదల



టాలీవుడ్ ఇండస్ట్రీలో అగ్ర కథానాయికగా మెప్పించిన సామ్ ఈ మధ్య సినిమాలు కాస్త తగ్గించింది. మయోసైటిస్ వలన రెండేళ్ల పాటు సినిమాలకి బ్రేక్ ఇచ్చిన సామ్ ఇప్పుడు మళ్లీ వాటిపై ఫోకస్ పెట్టింది. ఎట్టకేలకి సమంత నటిగాను, నిర్మాతగాను అలరించేందుకు సిద్ధమైంది.ఇప్పుడిప్పుడే తిరిగి సినీరంగంలో యాక్టివ్ అవుతున్న సామ్ అటు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అలాగే ఇటు ప్రొడక్షన్ రంగంలోకి అడుగుపెట్టింది. కొన్నాళ్ల క్రితమే ట్రాలాలా పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించింది సామ్.ఇ దిలా ఉంటే.. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై టాలీవుడ్ హీరోయిన్ సమంత నిర్మాతగా నిర్మించిన శుభం చిత్రం మే 9న విడుదల కానుండగా, ప్రస్తుతం మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి.ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌తో కథ ఏంటో సింపుల్‌గా చెప్పే ప్రయత్నం చేశారు. ఊర్లోని మహిళలంతా రాత్రి 9 గంటలకు ప్రసారం అయ్యే సీరియల్‌కు అతుక్కు పోతుంటారు. అలా చూస్తూ దెయ్యాల్లా మారిపోతారు. ఇక ఇంట్లో మగాళ్లకి రక్షణ కరువు అవుతున్న సమయంలో ఓ మాతగా సమంత కనిపిస్తుంది. మాత సమంత వారిని ఎలా రక్షిస్తుంది? అసలు మహిళలంతా అలా ఎందుకు వింతగా ప్రవర్తిస్తారు? అన్న పాయింట్లే సినిమాలో చూపించబోతున్నట్టు ట్రైలర్‌ని చూస్తే అర్థమవుతుంది. సమంత డిఫరెంట్ రోల్‌లో దెయ్యాలను వదిలించే మాతగా కనిపించడం, భర్తలందరూ తమ భార్యలు దెయ్యాలుగా మారడాన్ని తట్టుకోలేక ఆవిడ దగ్గరకు వెళ్లి 'మాతా ఇప్పుడు మా అందరికీ ఏం జరగబోతోంది?' అని ప్రశ్నించడం, సమంత సైగలతో చేసే ఎక్స్‌ప్రెషన్స్ అయితే మూవీపై ఆసక్తిని పెంచాయి.పెద్ద క్యాస్టింగ్ లేకుండా దాదాపు అందరూ కొత్తగా వాళ్ళతో తెరకెక్కిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ లో వెరైటీ పాయింట్ తీసుకోవడం ప్రేక్షకులలో ఆసక్తిని కలిగించింది. ప్రవీణ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి హిట్ అవుతుందని అంటున్నారు. సమంతది ప్రాధాన్యం కలిగిన గెస్ట్ రోల్ గా కనిపిస్తోంది. సస్పెన్స్ లో పెట్టకుండా ఆమె క్యారెక్టర్ ని రివీల్ చేయడం ద్వారా ఫ్యాన్స్ కు ముందే హింట్ ఇచ్చారు. షోర్ పోలీస్ సంగీతం సమకూరుస్తున్న శుభంకు మొత్తం యూత్ టాలెంట్ పని చేశారు. సమంత సమర్పణలో ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ మీద శుభం అనే సినిమా రాబోతోంది. రాజ్ నిడుమోరి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఈ సినిమాకు వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా హిట్ అయితే సమంత మళ్లీ గాడిలో పడుతుందని అంటున్నారు

# ఆంధ్రాలో నాని 'హిట్-3' మూవీ టికెట్ ధరల పెంపు

**నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రలో "హిట్ 3"**

**చిత్రం - టికెట్ ధరలు పెంచే ఆందోళన**

ప్రముఖ నటుడు నేచురల్ స్టార్ నాని ఒక బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీగా మారిన "హిట్" సిరీస్‌లో భాగంగా తన తాజా చిత్రం "హిట్ 3" తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమా, హిట్ సిరీస్‌లో మూడవ భాగం కావడం, పాత సినిమాల విజయం పైన దృష్టి పెట్టి భారీ అంచనాలతో వస్తుంది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా మాత్రమే కాకుండా, నిర్మాణ బాధ్యతలను కూడా స్వీకరించాడు, ఇది అతని కెరీర్‌కు మరో మైలురాయి కావడంతో పాటు, సినిమాపై అంచనాలను మరింత పెంచుతుంది. "హిట్ 3" చిత్రంలో నాని ప్రధాన పాత్రలో కనిపించనున్నాడు, మరియు అతని ప్రతిభ ఈ సినిమాలో మరింత మెరుగ్గా మెరుస్తోంది. ఈ చిత్రాన్ని శైలేశ్ కొలను దర్శకత్వంలో రూపొందిస్తున్నారు, ఇది హిట్ సిరీస్‌లో మరొక టర్న్ని చూపించబోతుంది. ముందుగా వచ్చిన రెండు సినిమాలు బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో, "హిట్ 3" పై భారీ అంచనాలు ఉన్నాయి ఈ సినిమా మే 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. శైలేశ్ కొలను టెంప్లేట్ ను మరింత పటిష్టంగా తీర్చిదిద్దారు. "హిట్ 3?లో నాని పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుంది. నాని జోలికి ఎటువంటి సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ వస్తాయో, ఆడియన్స్ మెచ్చేలా ఉండే సన్నివేశాలే ఎక్కువ ఉంటాయన్న అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు ముందు ఒక పెద్ద వార్త ఇప్పుడు వైరల్ అవుతోంది. "హిట్ 3" చిత్రానికి సంబంధించి టికెట్ ధరలు పెంచడం గురించి వార్తలు వస్తున్నాయి. ఈ విషయంపై సోషల్ మీడియా అంచనాలు, చర్చలు మొదలయ్యాయి. తెలంగాణలో టికెట్ ధరలను పెంచే అవకాశాలు లేకపోయినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సినిమా టికెట్ల రేట్లను పెంచేందుకు ప్రభుత్వం అనుమతిని ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరలు రూ.50 నుండి రూ.75 వరకు పెంచే అవకాశాన్ని ప్రభుత్వం అనుమతించిందని వార్తలు వెల్లడించాయి. ఇది భారీ అంచనాల మధ్య వస్తున్న సినిమా కావడంతో, ఈ నిర్ణయం సినిమా టీమ్‌కు గట్టి ఒత్తిడిని తగ్గిస్తుంది. నటి మరియు నటుడిగా మాత్రమే కాకుండా, నిర్మాతగా కూడా నాని ఎక్కువగా ముద్ర వేసిన సినిమా కావడం, ఈ సినిమా వాణిజ్యంగా పెద్ద విజయం సాధించే అవకాశాలు పెంచుతుంది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, చిత్ర బృందం ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టికెట్ ధరల పెంపు సినిమాపై ప్రభావం చూపిస్తుందా అనే దానిపై సమాధానాలు త్వరలోనే వెల్లడి కావచ్చు. ఇప్పటికే అభిమానులు, ప్రేక్షకులు ఈ పెరుగుతున్న టికెట్ ధరలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో చర్చలు మొదలుపెట్టారు. "హిట్ 3" సినిమా, నాని అభిమానుల కోసం కాకుండా, సస్పెన్స్ థ్రిల్లర్ ప్రేమికుల కోసం కూడా మంచి అనుభవం అందించనుంది. ఇప్పటికే సినిమా ప్రమోషన్‌లను శరవేగంగా కొనసాగిస్తున్న నిర్మాతలు, వచ్చే నెలలో ఈ సినిమా పట్ల ఆశించిన విజయాన్ని సాధించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. టికెట్ ధరల పెంపు అనేది ఒక వ్యాపార వ్యూహంగా కూడా పరిగణించవచ్చు, ఎందుకంటే ఈ సినిమాను ఎక్కువ ఆదాయం తెచ్చే విధంగా తీసుకువచ్చేందుకు ఇది ఉపయోగపడే అవకాశం ఉంటుంది. "హిట్ 3" సినిమా విడుదలపై ఉత్కంఠ ఎక్కువగా ఉంది. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీగా మారిన ఈ సినిమాకు సంబంధించి ప్రేక్షకుల అంచనాలు కూడా అతి పెద్ద స్థాయిలో ఉన్నాయి. టికెట్ ధరల పెంపు నిర్ణయం ఇంకా పరిష్కారం కావాల్సిన అంశంగా ఉండటం, సినిమాను ప్రభావితం చేయకూడదు అనేది చిత్ర బృందం ఆశాభావం.



# చిరంజీవి గారి బ్లడ్ బ్యాంక్ నా సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి :సూర్య



సూర్య రెట్రో చిత్రం మే 1న రాబోతోంది. ఈ క్రమంలో సూర్య హైదరాబాద్‌కు వచ్చి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌కు విజయ్ దేవరకొండ గెస్టుగా వచ్చి స్పీచ్ అదరగొట్టేశాడు.ఇక ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్లోనే సూర్య తన రాబోయే సినిమా గురించి అప్డేట్ ఇచ్చాడు. వెంకీ అట్లూరి, సితార నాగవంశీతో నెక్స్ట్ సినిమా ఉంటుందని అన్నాడు. అయితే తమిళ సినిమాగానే ఉంటుందని అంటున్నాడు సూర్య. ఈ ఈవెంట్‌లో సూర్య మాట్లాడుతూ 'నేను ఒక వేళ రెట్రో టైంలోకి వెళ్తే నా 90వ దశకంలోని కాలేజీ రోజుల్లోకి వెళ్తాను అవే జీవితంలో గొప్ప రోజులు నేనే ఈ స్థాయికి వచ్చానంటే మీరు (ఆడియెన్స్, అభిమానులు) ఇంకా ఎంతో స్థాయికి వెళ్లగలరు ప్యాషన్, కష్టపడే తత్త్వం ఉంటే ఎవ్వరైనా ఏదైనా సాధించొచ్చు మీలో (అభిమానులు) కొంత మంది చేతుల్ని చూశాను అక్కడ నా పేరుని టాటూగా వేయించుకున్నారు.నాకు ఇప్పటికే తెలుగు వాళ్లు ఎక్కువ ప్రేమను ఇచ్చారు నాకు అది చాలు అలా టాటూలు వేయించుకోకండి మీ కోసం మీరు కష్టపడండి లైఫ్‌లో సక్సెస్ సాధించండి ఈ రెట్రో సినిమా విషయానికి వస్తే ఇది కార్తీక్ సుబ్బరాజ్ సినిమా ఆయన మేకింగ్ స్టైల్ డిఫరెంట్‌గా ఉంటుంది.ఆయన జానర్లు, చూపించిన విధానం అన్నీ డిఫరెంట్‌గా ఉంటాయి.ఇక ఇందులో సంతోష్ నారాయణ్ గారు మంచి సంగీతాన్ని అందించారు. ప్రకాష్ రాజ్, నాజర్ వంటి వారితో చాలా కాలం తరువాత నటించాను. పూజా హెగ్డే నా కంటే ఎక్కువగా సినిమాను ప్రమోట్ చేసింది,ఆమె ఈ రోజు బిజీగా ఉండటంతో రాలేదనుకుంటా మే 1న మీరంతా రెట్రోని చూసి ఎంజాయ్ చేస్తారని అనుకుంటున్నాను. నాగవంశీది లక్కీ హ్యాండ్ అని చాలా మంది చెబుతున్నారు,ఆయనతో చేతులు కలపడం ఆనందంగా ఉంది. అల్లు అరవింద్ గారి వల్ల నా ఈ జర్నీ తెలుగులో ప్రారంభమైంది. వెంకీ అట్లూరి, నాగవంశీలతో నెక్స్ట్ సినిమా చేయబోతోన్నాను. ఈ సందర్భంగా ఈ విషయాన్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. మే 1న విడుదలవుతున్న నాని 'హిట్–3' కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. విజయ్ నా సోదరుడు లాంటివాడు. విజయ్ జర్నీ చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. 'కింగ్ డమ్' సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. విజయ్ అగరం ఫౌండేషన్ గురించి మాట్లాడాడు. అయితే చిరంజీవి గారి బ్లడ్ బ్యాంక్ నా సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి అని చెప్పవచ్చు. మా అగరం ఫౌండేషన్ కి ఎందరో తెలుగువారు అండగా ఉన్నారు. నాకు ఇన్నేళ్ళుగా సపోర్ట్ గా నిలుస్తూ వస్తున్న నా అభిమాన సోదరులకు, సోదరీమణులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు' అని సూర్య చెప్పుకొచ్చారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339